ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY







తెనాలి రోడ్‌షోలో బస్సు పైకెక్కిన అభిమానులకు చంద్రబాబు అభివాదం



# మహాజనం

నేనే విజిలేస్తే..



తెనాలి సభలో ప్రసంగిస్తున్న అభ్యర్థి మనోహర్, చంద్రబాబు, పెమ్మసాని చంద్రశేఖర్, ఆలపాటి రాజా



బాబు ప్రసంగానికి ముస్లింల కేరింతలు

- తెనాలిలో చంద్రబాబుకు నీరాజనం
- జైత్రయాత్రలా తెనాలి ప్రజాగళం
- సైకో పాలనతో అమరావతి ధ్వంసమైంది
- గొడ్డలి వేటు ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపు

> రాష్ట్రంలో బందిపోట్ల పాలన సాగుతుంది. దానిని తెనాలి నుంచే తరమికొడదాం. తిరుగుబాటుకు ప్రజలందరూ సిద్ధం కండి. ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించుకుని సైకో భూతాన్ని తరిమి కొట్టాలి. ప్రజలందరూ ఉమ్మడి అభ్యర్థులకు ఓటు వేసి గొడ్డలి వేటు ప్రభుత్వాన్ని సాగనంపాలి. పట్టణ ప్రాంత ప్రజలు ఎండకు భయపడి ఓటేయకపోతే గొడ్డలి మళ్లీ అధికారంలోకి వస్తుంది. ఈసారి అది ప్రతి ఇంటికి వచ్చి బెదిరిస్తుంది.
>
> - చంద్రబాబు

తెనాలి రూరల్/ గుంటూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): జనం.. జనం.. మహాజనం. తెనాలి ప్రజాగళం పోటెత్తింది. చంద్రబాబు ప్రజాగళం జైత్రయాత్రలా సాగింది. ప్రజాగళం యాత్రలో చంద్రబాబుకు అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. హెలిప్యాడ్ నుంచి మార్కెట్ సెంటర్‌లోని సభా ప్రాంగణం వరకు మంగళ వారం జరిగిన రోడ్ షోలో చంద్రబాబుకు ప్రజల నుంచి అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. ఇసుకేస్తే రాలని జనంతో తెనాలి కిటకిటలాడింది. రోడ్డుకు ఇరువైపు లా అధినేత చంద్రబాబు కోసం నిరీక్షించి మరీ ప్రియ తమ నేతను సభా ప్రాంగణానికి జనం తీసుకువెళ్లారు. అనంతరం తెనాలి మార్కెట్ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జగన్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను చంద్రబాబు ఎండగట్టారు. టిడ్కో ఇళ్లు ఉచితంగా పేదల కు ఇస్తామని, కూటమి మ్యానిఫెస్టోను చదివి దాన్ని అర్థం చేసుకుని చైతన్యవంతులై కూటమిని గెలిపించాలని కోరారు. సైకో పాలనతో అమరావతి ధ్వంసమై, తెనాలి అభివృద్ధి ఆగిపోయిందన్నారు. ఏమీ చేయకుండానే అన్ని హామీలు నెరవేర్చానని జగన్ మా ట్లాడుతున్నాడు. సైకో ప్రభుత్వం పోవాలి. దేశానికి ఆదర్శంగా అమ రావతి రాజధాని, పోలవరం పూర్తిచేసుకుందాం.. ఆంధ్రప్రదేశ్‌ను అన్నపూర్ణగా తీర్చిదిద్దుకుందాం.. ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని చంద్రబాబు ప్రజలకు పిలు పిచ్చారు. కుటుంబం మొత్తం భరిం చలేక వదిలేసిన ఒంటరి జీవి జగన్ అని, ఒంటరి వాడైన జగన్ రాజ. దాని కట్టలేదని, పోలవరం నిర్మించ లేదని, రోడ్లు వేయలేదని ప్రజలు గుర్తించాలని గుంటూరు లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. వైసీపీలాగా దోచుకోవడానికి, రాష్ట్రానికి నష్టం చేయడం కోసం పెట్టుకున్న పొత్తు కాద ని, విలువలతో కూడిన రాజకీయాల కోసం, నిజాయితీగా మన ప్రాంతం, ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోదీలు పెట్టుకున్న పొత్తిదని తెనాలిలో జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్ తెలిపారు. దార్శనికుడైన చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరారు.



అభిమాని విజయసంకేతం

## రూ.80 కోట్లు దోపిడీ

- మళ్లీ గెలిస్తే శివకుమార్ టాక్సు చట్టబద్ధం
- తెనాలి ఎమ్మెల్యేపై ధ్వజమెత్తిన చంద్రబాబు

'తెనాలిలో ఒక భయంకరమైన ఎమ్మెల్యే ఉన్నాడు. తెనాలి చరిత్రలో ఎన్నడూ జరగని అరాచకాలు జరి గాయి. సెంటు పట్టా కోసం సేకరించిన భూముల్లో 80 కోట్లు దోచిన దొంగ వైసీపీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్. వెంచర్లు వేయాలన్నా, అపార్టుమెంట్లు కట్టాలన్నా కప్పం కట్టాల్సిందే. ఈ సారి ఎన్నికల్లో తిరిగి వైసీపీకి ఓటు వేస్తే జే(జగన్) ట్యాక్సుతో పాటు శివకుమార్ ట్యాక్స్‌ను చట్టబద్ధం చేస్తాడు. మున్సిపల్ ఎన్నిక ల్లో టీడీపీ కౌన్సిలర్ ఇంట్లోకి శివకుమార్ తన అనుచరులను పంపి మద్యం బాటిళ్లు పెట్టించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. అయితే సీసీ కెమెరాల్లో శివకుమార్ దొంగాటకు ముగింపుపడింది. ఆర్యవైశ్య సంఘానికి చెందిన కౌన్సిలర్ యుగంధర్‌పై దాడి చేయించాడు. మార్కెట్ యార్డులో మామూళ్లకు పాల్పడుతున్నాడు. బిల్డింగ్‌కు ఒకరేటు, స్థలాలకు ఒకరేటు అంటూ శివకుమార్ ట్యాక్సులు వసూలు చేస్తున్నాడు. ప్రశాంతంగా ఉండే తెనాలిలో ఇసుక మాఫియాతో అలజడి సృష్టిస్తూ దుర్మార్గపు పాలన చేస్తూ తిరిగి అధికారం కోసం చూ స్తున్నాడు జాగ్రత్త.. అంటూ ప్రజలను చంద్రబాబు హెచ్చరించారు. కొన్ని వందల లారీల్లో ఇసుక తరలించి దోచుకున్న దొంగ ఈ సైకో ముఖ్యమంత్రికి స్వాతి ముత్యమని ఎద్దేవా చేశారు. అలాంటి వారికి తెలివైన తెనాలి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇక నీ ఆటలు సాగవు.. తాట తీస్తాం. ఒళ్లు దగ్గర పెట్టుకుని వ్యవ హరించు అంటూ చంద్రబాబు శివ శంకర్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు.



మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

> నియోజకవర్గంలోని సమస్యలను ప్రణాళికా బద్ధంగా పరిష్కరిస్తాను. నియోజకవర్గంలో రోడ్లు, ఇతర అభివృద్ధి పనులతో పాటు లంక గ్రామాల్లో ని అపరిష్కృతమైన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాను.

# అనుభవం అనుబంధం అభివృద్ధి

- ఓటర్లలో వచ్చిన మార్పే గెలిపిస్తోంది
- జగన్‌ను నమ్మి మోసపోయిన ప్రజలు
- సమస్యలను ప్రణాళికా బద్ధంగా పరిష్కరిస్తా

ఆంధ్రజ్యోతితో వేమూరు అభ్యర్థి నక్కా ఆనందబాబు

### సంక్షేమం.. సంపదపై దృష్టి

జగన్ తొమ్మిది పథకాలనే అమలు చేశారు. టీడీపీ 117 పథకాలను అమలు చేసింది. కూటమి మేనిఫెస్టో ద్వారా అన్ని వర్గాల సంక్షేమం కోరి మరిన్ని పథకాలను అమలు చేస్తాం. జగన్ 11 లక్షల కోట్లు అప్పు చేశాడు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కలిసి ప్రజా ప్రభుత్వంలో సంపాద సృష్టించబోతున్నారు. చంద్ర బాబు పరిశ్రమల ద్వారా ఆదాయం పెంచుతారు. రాష్ట్ర ఆదా యం పెంచి సంక్షేమం, అభివృద్ధి అదనంగా అందించే పద్ధతిలో ముందుకు నడుస్తాం.

వేమూరు, ఏప్రిల్ 30: ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన అనుభవం ఉంది. ప్రజలతో విడదీయరాని అనుబంధం నాది. నియోజకవర్గంలో ఎక్కడ ఎలాంటి సమస్య ఉందో.. దానినిఏవిధంగా పరిష్కరించాలో నాకు బాగా తెలుసు. ప్రజలు నన్ను గెలిపించేందు కు సిద్ధంగా ఉన్నారు. వారి ఆశలను నెర వేర్చేలా అభివృద్ధి చేసి చూపిస్తా.. అని వేమూరు కూటమి అభ్యర్థి నక్కా ఆనందబాబు తెలిపారు. వేమూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థిగా నాలుగో సారి పోటీలో ఉన్న మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఒక్క ఛాన్స్ అని చెప్పిన జగన్ మాటలు నమ్మి ప్రజలు మోసపోయారని, తెలుగుదేశం పార్టీ పాలనను ఈ ఐదేళ్ల వైసీపీ పాలనతో పోల్చి చూసుకున్నారు. మెరుగైన పాలన ఏదో గ్రహించారు. స్పష్టమైన వైఖరి కలిగి ఉన్నారు. సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి పేదలకు రోజు ఆదాయం ఇవ్వగలిగేది తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు అని ప్రజలు తెలుసుకున్నారని ఆనందబాబు ఆంధ్రజ్యోతికి తెలిపారు. వివిధ అంశాలపై ఆయన వెలిబుచ్చిన అంశాలు..

**వారిది వైఫల్యం**

పార్టీలకు అతీతంగా నేను పని చేశా. రెండు సార్లు ప్రజలు నన్ను గెలిపించారు. నేనేమిటో ప్రత్యర్థి పరిస్థితి ఏమిటో ప్రజలకు తెలుసు. నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిని మార్చారు. అంటే వారు వైఫల్యం చెందినట్లని ఒప్పుకున్నట్లే కదా. వలస వచ్చిన అభ్యర్థికి ఇక్కడి ప్రజల బాధలు తెలియదు. ఇన్‌చార్జిగా ఉండి వివాదాలు సృష్టిస్తున్నారు. వలస వచ్చిన నేతకు నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.

**సమస్యలపై అవగాహన**

నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉంది దానికి ఏం చేయాలో పూర్తి అవగాహన ఉంది. జగన్ పాలనలో ఏ సమస్యా పట్టించుకోలేదు. టీడీపీ హయాంలో అభివృద్ధి కోసం విడుదల చేసిన నిధులను జగన్ రద్దు చేశారు. పుష్కరాల కాలంలో ప్రత్యేక నిధులు విడుదల చేసి లంకలతో పాటు గ్రామాల్లో రోడ్లు, చెక్‌డ్యాములు, వంతెనలు, లింకు రోడ్ల నిర్మాణాలు చేపట్టాను. గతంలో వేమూరుకు కోట్లాది రూపాయలు వెచ్చించి వెలుగులు అందించాను. రూ.1182 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాను. 2019లో ఎన్నికల నోటిఫికేషన్ వల్ల అనుకున్న పనులు పూర్తి చేయలేక పోయా. ఆ నిధులను కూడా జగన్ ప్రభుత్వం రద్దు చేయించింది. ప్రజలు తప్పని సరిగా ఈ సారి నన్ను గెలిపిస్తారు. తిరిగి అభివృద్ధి పనులు చేస్తాను. ప్రజల నమ్మకాన్ని వమ్ము కానివ్వను.

**మార్పు కోరుతున్నారు..**

ఎవరి పాలన మెరుగైందో ప్రజలు తెలుసుకున్నారు. 2019 ఎన్నికల్లో జగన్ ఒకసారి ఛాన్స్ కోరాడు. ఆయన మాటలను నమ్మి మోజులో పడ్డారు. ఒకసారి చూడాలని మాత్రమే వైసీపీకి ఓటు వేశారు. రెండు సార్లు ఓడిన నాగార్జునపై ప్రజల్లో సింపతి వచ్చింది. దళితులు పూర్తిగా భుజం మీద వేసుకున్నారు. వారి పాలన అర్థం చేసుకున్నారు. ఈసారి ప్రజలు మార్పు కోరుతున్నారు. స్పష్టమైన నిర్ణయంతో మార్పును కోరుతున్న ప్రజలు తనను గెలిపిస్తారు.



మాట్లాడుతున్న మాజీ ఎంపీ కె.నారాయణ, ఎంఎం కొండయ్య, చెంచుగరటయ్య తదితరులు

## నేడు చీరాలలో ప్రజాగళం

- చంద్రబాబు సభను జయప్రదం చేయాలని నేతల పిలుపు

చీరాల, ఏప్రిల్ 30: ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు చీరాల పర్యటన ఖరారైంది. చీరాలలో బుధవారం చంద్రబాబు ప్రజాగళం యాత్ర జరగనున్నది. ప్రత్యేక హెలికాప్టర్‌లో హైదరాబాద్ నుంచి చీరాలకు వచ్చే చంద్రబాబు చీరాల, వేటపాలెం మధ్య టీడీపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో దిగుతారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభలో ప్రసంగిస్తారు. హెలిప్యాడ్, సభ ఏర్పాట్లను మంగళవారం టీడీపీ నాయకులు పరిశీలించారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ప్రజాగళం కార్యక్రమ పరిశీలకులు మాజీ ఎంపీ కె.నారాయణ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాచిన చెంచు గరటయ్య, సలగల రాజశేఖరబాబు, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్, చీరాల, బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థులు ఎం.ఎం కొండయ్య, వేగేశన నరేంద్రవర్మ తదితరులు మాట్లాడారు చంద్రబాబు ప్రజాగళం సభను జయప్రదం చేయాలని కూటమి శ్రేణులకు పిలుపిచ్చారు. రాష్ట్రంలో నెలకొన్న దమనకాండకు స్వస్తి చెప్పేందుకే కూటమి ఏర్పడిందని, ప్రజలు కూడా దీనిని స్వాగతిస్తు న్నారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని చూచి వైసీపీ వెన్నులో వణుకు పుడుతోందన్నారు. అటు ప్ర భుత్వం, ఇటు స్థానిక నా యకత్వాలపై కూడా ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. చీరాలలో గత 15 ఏళ్లలో ఇద్దరు వ్యక్తుల వల్ల అరాచకం ప్రబలు తూ వస్తోందన్నారు. చంద్రబాబు సభకు బాపట్ల లోక్‌సభ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో నాతాని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మపర్సన్ డాక్టర్ సజ్జా హేమలత, రాష్ట్ర నాయకులు గొడుగుల గంగరాజు, సజ్జా వెంకటేశ్వరరావు, కూరపాటి పూర్ణచంద్రరావు, గూడూరి శివరామప్రసాద్, టీడీపీ, జనసేన, బీజేపీముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### చంద్రబాబు పర్యటన ఇలా..

హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 3.10లకు చీరాల టీడీపీ కార్యాలయానికి చేరుకుంటారు. 3.20లకు ఆ సమీపంలోని బహిరంగ సభ వేదిక వద్దకు చేరుకుంటారు. సభ అనంతరం 5.20 గంటలకు హెలికాప్టర్‌లో గుంటూరు చేరుకుంటారు.

- టీడీపీ కార్యాలయ ప్రాంగణంలో హెలిప్యాడ్ నిర్మాణ పనులు





ప్రసంగిస్తున్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, వేదిక పైన నరేంద్రకుమార్ తదితరులు


## వైసీపీ కక్కుర్తి రాజకీయాలు

● ఐజేఎం అపార్ట్‌మెంట్ వాసుల సమావేశంలో డాక్టర్ పెమ్మసాని

పెదకాకాని, ఏప్రిల్ 30: నేరుగా పోటీ చేయలేమని భయం ఏర్పడిందో ఏమో కానీ దొడ్డిదారి రాజకీయాలకు కొందరు నాయకులు ప్రయత్నిస్తున్నారు. జనసేన పార్టీ సింబల్ అయిన గాజు గ్లాసును పోలిన మరో గుర్తును ద్వారా ఎన్నికల్లో పోటీకి ప్రయత్నిస్తున్నారు' అని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. నంబూరులోని ఐజేఎం రెయిన్ ట్రీ అపార్ట్‌మెంట్ వాసులతో మంగళవారం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సింహం సింహం అని చెప్పుకొని జగన్ ఎన్నికలు వచ్చేసరికి కక్కుర్తి రాజకీయాలకు తెర తీశారు. ఒక పార్టీ పేరు చెప్పుకొని గాజు గ్లాసు గుర్తు ద్వారా నాపై, చంద్రబాబు, లోకేశ్, మరికొన్ని ఆరు నియోజకవర్గాల్లో గాజు గ్లాసు గుర్తుపై ఇండిపెండెంట్(స్వతంత్ర) అభ్యర్థులని పోటీచేయిస్తున్నారు. అంతభయం ఎందుకు మీకు? ప్రజలందరికీ ఒకటే చెప్పాలనుకుంటున్నాం. మన గుర్తు సైకిల్ గుర్తు. గుంటూరు పార్లమెంట్‌లోని ఒక తెనాలి నియోజవర్గంలో అసెంబ్లీ అభ్యర్థి నాదెండ్ల మనోహర్ మినహా మిగిలిన అన్ని నియోజకవర్గాల్లోనూ సైకిల్ గుర్తు ఉంటుందని గుర్తుపెట్టుకోవాలి. మనకి ప్రకృతి వనరులు పుష్కలంగా ఉన్నా ప్రజలకు ఉపయోగపడేలా చేయకపోవడం అనేది వైసీపీ నాయకుల వైఫల్యం. మన గ్రామానికి ఆ నేతల గురించి ప్రజలకు బాగా అర్థమైంది. జగన్ ప్రభుత్వం మీద ప్రజల్లో వ్యతిరేకత, టీడీపీపై ఆశావహ దృక్పథం వ్యక్తం అవుతుంది. మరికొద్ది రోజుల్లో వెలవడే ఎన్నికల ఫలితాల ద్వారా టీడీపీకి 150 అసెంబ్లీ సీట్లు, 23 పార్లమెంట్ సీట్లు వచ్చిన ఆశ్చర్యపోనవసరం లేదు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు ఇతర మౌలిక సదుపాయాలతో పాటు ప్రజలకు కావాల్సిన ఇతర సౌలభ్యాలు కల్పించడం టీడీపీ లక్ష్యం అన్నారు. పొన్నూరు టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ సరైన సమయంలో ఓటు హక్కును సరైన వ్యక్తికి వేయకపోతే ఎలాంటి నష్టం జరుగుతుంది? అనే అంశంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి. మీ విలువైన ఓటును సైకిల్ గుర్తుపై వేయాలని కోరుతున్నాను. రెయిన్‌ట్రీ అపార్ట్‌మెంట్ వాసులకు అందుబాటులో పక్కనే ఉన్న డాంగేనగర్‌లో పోలింగ్ బూత్ ఏర్పాటుచేశాం. అందరూ తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలి. జనసేన నియోజకవర్గ నాయకులు వడ్రానం హరిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు, అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

## టీడీపీకే క్షత్రియ సేవాసంఘం మద్దతు

క్రోసూరు, ఏప్రిల్ 30: పల్నాడు జిల్లాలో పోటీచేస్తున్న టీడీపీ అభ్యర్థులకు క్షత్రియ సేవాసంఘం మద్దతు ప్రకటిస్తుందని ఆసంఘ పల్నాడుజిల్లా అధ్యక్షుడు గొట్టుముక్కల బలరామకృష్ణంరాజు తెలిపారు. మంగళవారం ఆయన క్రోసూరులో విలేకరులో మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం తమను అన్నివిధాలా మోసం చేసిందన్నారు. క్షత్రియ కార్పోరేషన్ కంటి తుడుపుచర్యగా ఏర్పాటు చేసి నిధులు, విధులు నియామకాలు ఏవీ ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. జిల్లాలో ఇప్పటికే తమ సామాజికవర్గానికి చెందిన వారు టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా ఉన్నారన్నారు. సమావేశంలో 88 తాళ్ళూరు మాజీ సర్పంచ్ వాసుదేవ మహరాజ్, సంఘ నేతలు కళ్ళేపల్లి వెంకటేశ్వరరాజు, నాగరాజు, నర్సరాజు తదితరులు పాల్గొన్నారు.



నాడు నిండు కుండగా టెయిల్‌పాండ్ రిజర్వాయర్, నేడు వెలవెలబోతూ..

## అడుగంటిన టెయిల్ పాండ్ రిజర్వాయర్

రెంటచింతల, ఏప్రిల్ 30: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు రిజర్వాయర్‌లో నీళ్ల అడుగంటిపోవడంతో కళావిహీనంగా దర్శనమిస్తుంది. 2023 జులై నుంచి ఆశించినంత స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ఏడాది మొత్తం కూడా 1 ఎంయు విద్యుదుత్పత్తికి పరిమితమైంది. ఈ సారి రిజర్వాయర్‌లో కేవలం 2.950 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. గత నెల 13 నుంచి మూడు రోజుల పాటు పులిచింతలకు 5 గేట్లను మీటరన్నర మేర ఎత్తి 3 టీఎంసీల నీటిని వదిలారు. ఎగువన భారీ వర్షాలు కురవకపోవడమే సమస్యకు కారణం.

# నియంత పోకడలతో జగన్ ప్రభుత్వం

● శ్రీకృష్ణ దేవరాయలు, కన్నా లక్ష్మీనారాయణ
● నకరికల్లు మండల గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

నకరికల్లు, ఏప్రిల్ 30: ఒక్క సాగు నీటి ప్రాజెక్టు ఊసే లేకుండా వైసీపీ మేనిఫెస్టో ఉందని, ఒక్క ఎకరాకు సాగు నీరు అందించటానికి స్థిరీకరణ చేసే అవకావం లేని దయనీయ పరిస్థితుల్లో రాష్ట్రం ఉందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సాగు నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలు, నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణలు తెలిపారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలోభాగంగా మండలంలోని చాగల్లు, కండ్లకుంట, చీమలమర్రి, చల్లగుండ్ల, నకరికల్లు, నరసింగపాడు గ్రామాల్లో కన్నా, లావు విస్తృతంగా పర్యటించారు.



మాట్లాడుతున్న కన్నా, పక్కన ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల కోసం చేపట్టిన గోదావరి - పెన్నా నదుల అనుసంధానం, వరిక పుడిశెల, ఇండో ఇజ్రాయేలు ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామన్నారు. ప్రతి ఇంటికి జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటుచేసి తాగు నీటిని అందజేస్తామన్నారు. గుక్కెడు మంచి నీరు దొరక్క ప్రజలు ఇబ్బందులు పడుతుంటే నాసిరకం మద్యంతో ప్రజలు గొంతు తడుపుకొనే పరిస్థితి ఇక్కడ ఉందన్నారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమం అందించే దిశగా టీడీపీ మేనిఫెస్టో రూపకల్పన జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలను అభ్యున్నతిలోకి తీసుకువచ్చేలా సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజల్లో నమ్మకం కలిగిందన్నారు.

కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సంక్షేమం ముసుగులో లూటీ చేయటం తప్పా వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదన్నారు. సహజ సంపదను దోచుకోవటంతో పాటు ప్రజలను, రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో రాక్షసపాలనకు అంతం పలికేందుకు కూటమి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు.

**జననీరాజనం...** మండుటెండను సైతం లెక్క చేయకుండా మంగళవారం మండలంలో ప్రజలు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, కన్నా లక్ష్మీనారాయణకు ప్రజలు నీరాజనం పలికారు. మహిళలు ఆనందంతో కేరింతలు కొట్టారు. కండ్లకుంటలో కన్నా చంటిబిడ్డను ఎత్తుకొని ప్రేమతో ముద్దాడారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నేతలు నలబోతు వెంకటరావు, కనుమూరి బాజీచౌదరి, నాగోతు శౌరయ్య, రావెల సత్యనారాయణ, జ్ఞాన కోటేశ్వరరావు, రావెల సాయి నవీన్, కోడెల అబ్బయ్య, పమిడి బాలకృష్ణ, అలపర్తి రమేష్, మాదాల కృష్ణబాబు, శాఖమూరి శ్రీను, కేసినేని వెంకటరత్నం, నల్లగట్ల శ్రీను, పెమ్మసాని వీరయ్య, నల్లగట్ల మల్లయ్య, గుంటుపల్లి పూర్ణచంద్రరరావు, నాదెండ్ల సత్యనారాయణ, జూనెబోయిన హరీష్, స్వర్ణ రామారావు, తిరుమలశెట్టి వెంకటరావు, జనసేన నేతలు బత్తిన శ్రీనివాసరావు, రాడ్ల శ్రీను, రావెల గోపీకృష్ణ, బీజేపీ నేతలు నలబోతు వెంకటరావు, శంకరరావు, రంగిశెట్టి శ్రీనివాసరావు, మున్వర్ బాజీ తదితరులు పాల్గొన్నారు.



కండ్లకుంట ర్యాలీలో నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

## వైసీపీ అభ్యర్థి కోనపై ఈసీకి ఫిర్యాదు

బాపట్ల, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి): అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చిన బాపట్ల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతిపై చర్యలు తీసుకోవాలని జైబీమ్ రావ్ భారత్‌పార్టీ నుంచి బాపట్ల పార్లమెంట్ స్థానానికి పోటీచేస్తున్న పర్రె కోటయ్య ఎన్నికల కమిషన్‌కు ఫ్యాక్స్ ద్వారా సోమవారం ఫిర్యాదుచేశారు. అఫిడవిట్‌లో పేర్కొన్న ఇంటి స్థలం అసైన్డ్ భూమి అయితే దానిని సొంత స్థలంగా పేర్కొన్నారన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని రికార్డులు తారుమారు చేశారని ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. పూర్తి ఆధారాలతో ఆర్వోకు ఫిర్యాదు చేశానని అందులో వివరించారు. ఎమ్మెల్యే కోన రఘుపతి అఫిడవిట్‌పై అభ్యంతరం లేవనెత్తాననే అక్కసుతో ఆయన అనుచరులు తనపై బెదిరింపులకు దిగారని, జోగిరాజా అనే వ్యక్తి ఇంటికి వచ్చి కత్తితో పొడిచి చంపేస్తానని ఫోన్‌లో బెదిరంచారని ఫిర్యాదులో వివరించారు. ఈ విషయంపై బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయబోతే దానిని తీసుకోలేదని పర్రె కోటయ్య ఆరోపించారు. పైగా తననే బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై విచారణ చేయించి చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను అభ్యర్థించారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరాడని దాడి

●ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు

దాచేపల్లి, ఏప్రిల్ 30: 'వైసీపీని వీడి టీడీపీలో చేరడమే అతను చేసిన తప్పు. మమ్మల్ని కాదని టీడీపీలో చేరతావా? నీకు ఎంత అహంకారం. మా మాట అంటే లెక్కలేదు..' అంటూ వైసీపీ నేతలు టీడీపీ కార్యకర్తపై దాడిచేసి గాయపరిచిన సంఘటన మంగళవారం దాచేపల్లి మండలం కేశానుపల్లి గ్రామంలో జరిగింది. బాధితుడి కుటుంబ సభ్యుల సమాచారం మేరకు.. కేశానుపల్లికి చెందిన జక్కుల కోటేశ్వరరావు ఇటీవల వైసీపీని వీడి టీడీపీలో చేరారు. అప్పటి నుంచి కోటేశ్వరరావుపై వైసీపీ నేతలు బెదిరింపులకు పాల్పడటం, కవ్వింపు చర్యలు చేపట్టడం చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం ఇంటివద్ద వున్న కోటేశ్వరరావును నలుగురు వైసీపీ నాయకులు పట్టుకొని రాయితో దాడిచేసి గాయపరిచారు. కుటుంబసభ్యులు, స్థానికులు వెంటనే గాయపడిన కోటేశ్వరరావును దాచేపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న దాచేపల్లి పోలీసులు గ్రామానికి చేరుకొని బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## భారీగా నగదు సీజ్

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 30: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మంగళవారం ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు జిల్లాలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా తాడికొండ నియోజకవర్గ పరిధిలో రూ.11,30,500 భారీనగదు సీజ్ చేసినట్టు అధికారులు వెల్లడించారు. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన తనిఖీల్లో ఏప్రిల్ 30 సాయంత్రం 6 గంటల వరకు రూ.2,66,91,103 విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేసినట్టు పేర్కోన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న గంగాధర్

## టీడీపీ వైపు నాయీ బ్రాహ్మణులు

● టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్

మాచర్ల రూరల్, ఏప్రిల్ 30: నాయీ బ్రాహ్మణులు టీడీపీ వైపే ఉన్నారని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. మంగళవారం దుర్గి మండలం ముటుకూరులో నిర్వహించిన నాయీ బ్రాహ్మణుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ డిక్లరేషన్ నాయీ బ్రాహ్మణులకు హామీలతో కూడిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం కోసం టీడీపీ ఎన్నో పథకాలు అమలు చేసిందన్నారు. లావు శ్రీకృష్ణదేవరాయలు, జూలకంటి బ్రహ్మారెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయీ బ్రాహ్మణ సంఘ నేతలు మాచర్ల హనుమంతురావు, నాగేశ్వరరావు, కొల్లిపాక వెంకటేష్, దుర్భాకుల నాగేశ్వరరావు, మర్రిపల్లి నరేంద్ర, రవితేజ, మద్దిరాల నాగరాజు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యవసాయ కూలీ మృతి

శావల్యాపురం, ఏప్రిల్ 30: ద్విచక్రవాహనం, ఆటో ఢీకొనడంతో వ్యవసాయ కూలీ మృతిచెందిన సంఘటన మండలంలోని కారుమంచి సమీపంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ముండ్రువారిపాలెం ఎస్సీకాలనీకి చెందిన కూలీలు సంతమాగులూరు మండలం అడవిపాలెంలో మిరపకాయలు కోతకు వెళ్ళి ఆటోలో తిరిగి వస్తున్నారు. అదే సమయంలో శావల్యాపురం మండలం బొందిలిపాలెం ఎస్సీకాలనీకి చెందిన రావినూతల అవినాష్, కవలకుంట కొండయ్య, గొల్లపూడి బాబు ద్విచక్ర వాహనంపై కారుమంచికి వెళుతున్నారు. కారుమంచి సమీపంలోని నాలుగురోడ్ల కూడలి వద్దకు రాగానే ద్విచక్రవాహనం, ఆటో ఢీకొనడంతో ఆటో రోడ్డుపై బోల్తా పడింది. ఆటోలోనున్న ముండ్రువారిపాలేనికి చెందిన దూపాటి ఎలీషా(14) అక్కడికక్కడే మృతి చెందగా ఆటో డ్రైవర్ అమృతపూడి మరియబాబు, ఆటోలోనున్న గుడిపాటి అంజయ్యలకు తీవ్ర గాయాలయ్యాయి. ద్విచక్రవాహనంపై ఉన్న రావినూతల అవినాష్‌కు కాలు విరిగింది. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది క్షతగాత్రులను వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్‌రావు, ఎస్ఐ చల్లా సురేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమర్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### కాసును నిలదీసిన

# కాపు సంఘీయులు

● ఆగ్రహంతో ఊగిపోయిన మహేష్‌రెడ్డి..
● సొంత పార్టీ నేతల్లోనూ అసంతృప్తి
● చేద్దాం.. చూద్దాం అంటూ తప్పుకున్న కాసు

గురజాలటౌన్, ఏప్రిల్ 30: వైసీపీ గురజాల అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మండలంలోని పల్లెగుంత గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. ముందుగా ఎస్సీ కాలనీలో ప్రచారం ప్రారంభించారు. ఎన్నికల సమయంలో ఓట్లు అడిగేందుకు మాత్రమే వస్తారు.. తరువాత పట్టించుకోరు.. ఐదేళ్లు పదవిలో ఉండి మాగ్రామానికి ఏం చేశావంటూ గ్రామస్థులు కాసును నిలదీశారు. చేస్తాం..చూస్తాం అంటూ ఆ వీధి దాటి ముందుకు వచ్చారు. అయితే కాపు సంఘీయులు తమకు సమా ధానం చెప్పాలంటూ నిలదీశారు. అయితే కాసుని నిలదీసిన వారిలో సొంతపార్టీ (వైసీపీ)కిచెందిన వారూ ఉండడం గమనార్హం. దీంతో కాసు ఒక్కసారిగా స్వరం పెంచి చేస్తాం.. చూస్తాం అని చెప్పాగా అంటూ గదమాయించారు. కాపు సంఘీయులు వెనక్కు తగ్గకుండా ఐదేళ్లుగా ఇదే చెప్పారు.. ఎన్నికలు కూడా వచ్చాయి.. ఇప్పుడూ అదే చెప్తున్నారంటూ మరోమారు గట్టిగా నిలదీశారు. దీంతో ఆగ్రహించిన కాసు కాపు సంఘీయులపై దూసుకెళ్లారు. చేస్తాం అని చెబుతున్నాగా.. నోర్మూ యండి అంటూ అరిచి ఎన్నికల ప్రచారాన్ని మధ్యలోని నిలిపేసి వెళ్లిపోయారు.



కాపు సంఘీయులపై ఆగ్రహంతో ఊగిపోతున్న కాసు

2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక పల్లెగుంతలో సచివాలయం ఏర్పాటు చేశారు. 2021 జూన్‌లో తన సామాజిక (రెడ్డి) వర్గీయులు అధికంగా ఉన్న అంబాపురంకు సచివాలయం తరలించారు. 2020లో రాష్ట్రమంతా వైసీపీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయగా, అదే క్రమంలో పల్లెగుంత గ్రామంలో 57 ఇళ్ల పట్టాలు మంజూరయ్యాయి. అయితే ఆసమయంలో లబ్ధిదారులకు ఇవ్వాల్సిన ఇళ్ల పట్టాలను ఎన్నికల కోడ్‌కు కొద్దిరోజుల ముందు అందించారు. పల్లెగుంతలో 2180 గృహాలుండగా, వీటిలో సుమారు 200 దాకా కాపు కుటుంబాలు ఉంటాయి. వైసీపీ అధికారంలోకి వచ్చాక కాపు సామాజిక వర్గీయులు నివసిస్తున్న వీధుల్లో ఎక్కడా కూడా అభివృద్ధి జరగలేదు. దీంతో ఆదివారం రాత్రి తమ గ్రామానికి వచ్చిన కాసును కాపు సంఘీయులు అభివృద్ధిపై నిలదీశారు. వారికి సరైన సమాధానం ఇవ్వకుండానే కాసు ఎన్నికల ప్రచారాన్ని మధ్యలోనే నిలిపేసి వెళ్లిపోయారు.

## సీఎం జగన్‌రెడ్డి పెద్ద పెత్తందారుడు

● 1596వ రోజుకు ఆందోళనలు



వెంకటపాలెం శిబిరంలో మహిళల నిరసన

తుళ్లూరు, ఏప్రిల్ 30: సీఎం జగన్‌రెడ్డి పెద్ద పెత్తందారుడని, రాజధాని గ్రామాల రైతులు ఆరోపించారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు ధర్నా శిబిరాలు ఇళ్ల వద్ద నుంచి చేస్తున్న నిరసన దీక్షలు, ఆందోళనలు మంగళవారం నాటికి 1596వ రోజుకు చేరుకున్నాయి. ఈ సదంర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. భూములిచ్చిన రైతుల నేలపై నుంచి పాలనచేస్తూ మూడు రాజధానులని అమరావతిని నాశనం చేయాలనుకోవటం సిగ్గు చేటన్నారు. అమరావతి అభివృద్ధిని కొనసాగించటం చేతకానివారు మూడు రాజధానులు పెడతామని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో అమరావతి ద్రోహులను ఇంటికి పంపుతామని స్పష్టంచేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29గ్రామాలలో రైతుల ఆందోళనలు, నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి.




మాట్లాడుతున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

## ముస్లిం రిజర్వేషన్‌లకు చంద్రబాబు, పవనే రక్ష

● ఎన్ఆర్‌సీ, సీఏఏకి పార్లమెంట్‌లో ఆమోదం తెలిపింది ఎవరు?
● వైసీపీ దుష్ప్రచారాలను నమ్మొద్దు..
● ఆత్మీయ సమావేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్30: రాష్ట్రంలో ముస్లిలకు ఉన్న 4శాతం రిజర్వేషన్‌లకు చంద్రబాబు, పవన్ కల్యాణే పెద్ద రక్ష అని మాజీ మంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్ఎంఎస్ గార్డెన్స్‌లో జరిగిన ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. వైసీపీ దుష్ప్రచారాలకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎంతోకాలంగా తెలుగుదేశం పార్టీతో కలసి సాగుతున్న ముస్లిం మైనార్టీల్లో ఉన్న అనుమానాలు, సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం తమపై ఉందన్నారు. బీజేపీతో రిజర్వేషన్‌ల రద్దు, క్రైస్తవ ముస్లిం ప్రార్థన స్థలాలకు ముప్పు, మైనార్టీలకు రక్షణ ఉండదని అబద్ధపు ప్రచారాలు చేస్తున్న వైసీపీ ఐదు సంవత్సరాలుగా ఎవరితో కలసి నడిసిందో చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. భారతీయ సమాజంలో ముస్లింలు, క్రైస్తవులు అంతర్భాగం అన్న ఆయన వారి ప్రయోజనాలకు ఎవ్వరూ విఘాతం కలిగించలేరన్నారు. ఎన్ఆర్‌సీ, సీఏఏకి పార్లమెంట్‌లో ఎవరు ఆమోదం తెలిపారో సమాధానం చెప్పాలన్నారు. లౌకిక భావన, సామస్య పూర్వక వాతావరణం ముందు తమకు పదవులు గడ్డిపూసతో సమానం అని స్పష్టం చేశారు. ముస్లిం మైనార్టీలు, దళిత క్రైస్తవుల జోలికి ఎవరు వచ్చినా తమ పదవులతో పాటు చంద్రబాబు కూడా ఆపదవిలో నిమిషం కూడా కొనసాగరన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ మాట్లాడుతూ వైసీపీలో అవమానాలు, దొంగచాటు వ్యవహారాలు తప్పా మరేమి లేవన్నారు. నాఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంటూనే జగన్ వారినే నిలువునా మోసం చేశారన్నారు. ఈ ఐదేళ్ల జగన్‌రెడ్డి తన కేసుల కోసమో, జైలుకు వెళ్ళకుండా ఉండటానికో బీజేపీ బంధాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ముస్లింలు ఎవ్వరూ ఈ ఫేక్ వీడియోలను నమ్మవద్దని, రిజర్వేషన్‌లు మార్చబోమని బీజేపీ పెద్దలంతా చెప్పిన విషయాన్ని గమనించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, ముస్లిం మైనార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 'ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేయండి'

● గుంటూరు కలెక్టర్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు
● అమరావతి భూసేకరణ నోటిఫికేషన్ ఉపసంహరణపై పిల్

అమరావతి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి ప్రాంతంలో భూసేకరణ నోటిఫికేషన్‌ను ఉపసంహరిస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి 28న గుంటూరు జిల్లా కలెక్టర్ ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య ఉపాధ్యక్షుడు ఉప్పలపాటి సాంబశివరావు, రాజధాని రైతు పరిరక్షణ సమితి జాయింట్ సెక్రటరీ ధనేకుల రామారావు ఈ పిల్‌ను దాఖలు చేశారు. అధికార దుర్వినియోగం చేస్తూ దురుద్దేశపూర్వకంగా కలెక్టర్ జారీ చేసిన నోటిఫికేషన్‌ను చట్టవిరుద్ధమైనదిగా ప్రకటించాలని కోరారు. హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పు, సీఆర్డీయే చట్టం, ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నిబంధనలకు కలెక్టర్ నిర్ణయం విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాజధాని అమరావతి నగరాన్ని ధ్వంసం చేయాలనే ఏకైక లక్ష్యంతో భూసేకరణ ప్రక్రియను ఉపసంహరించారని ఆరోపించారు. కలెక్టర్ ఇచ్చిన నోటిఫికేషన్ అమలును నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వకుంటే రైతులకు పూడ్చుకోలేని నష్టం జరుగుతుందన్నారు. కలెక్టర్ ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని కోరారు. 'కలెక్టర్ ఉత్తర్వులతో రాజధాని ప్రాంతంలో అక్కడక్కడ వ్యవసాయ భూములు మిగిలిపోతాయి. అమరావతి నగరం అభివృద్ధికి అవరోధం కలుగుతుంది. ప్రస్తుతం ఉన్న మాస్టర్ ప్లాన్‌కు మార్పులు చేస్తే రైతుల హక్కులకు భంగం వాటిల్లుతుంది. మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయాలని ధర్మాసనం తీర్పు ఇచ్చింది. భూసేకరణ ప్రక్రియలో ముందుకెళ్లాలే గానీ దానిని ఉపసంహరించడానికి వీల్లేదు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని కలెక్టర్ ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయండి' అని పిటిషన్‌లో కోరారు. వ్యక్తిగత హోదాలో సీఎం జగన్, పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మితో పాటు సీఎస్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, ఏపీసీఆర్డీఏ కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, గుంటూరు జిల్లా కలెక్టర్‌ను ప్రతివాదులుగా చేర్చారు.



దీక్షలో పాల్గొన్న శ్రీ లక్ష్మీ, సంఘీబావం తెలుపుతున్న దళిత నాయకులు

## బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం

● 4వ రోజుకు చేరిన శ్రీ లక్ష్మీ నిరాహార దీక్ష

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 30: స్థానిక వైసీపీ నాయకుల దౌర్జన్యాలు, అగడాలకు గురైన బాధితులందరికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని ఆదర్శ మహిళా మండలి అధ్యక్షురాలు కోవూరి శ్రీలక్ష్మి స్పష్టం చేశారు. గుంటూరు, స్వర్ణభారతి నగర్‌లోని ఆమె నివాసంలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారం నాటికి 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ వైసీపీ నాయకులు, కార్యకర్తలు స్వర్ణభారతి నగర్, కృష్ణతులసి నగర్, మిషన్ ఫారమ్ ఇతర ప్రాంతాల్లో పేదల స్థలాలు, ప్రభుత్వం ఇచ్చిన నివాసాలను అక్రమించుకున్నారని ఆరోపించారు. ఇక్కడ జరుగుతున్న అక్రమాలపై ఉన్నాతాధికారులకు, పాలకులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వాపోయారు. న్యాయం జరిగే వరకు దీక్షలోనే ఉంటానని స్పష్టం చేశారు. దీక్షలకు సీనియర్ న్యాయవాది చందోలు శోభారాణి, జనం పార్టీ నాయకులు కె.ఆనందబాబు, పిల్లి రాంబాబు, చల్లా రత్నంరాజు, బండి అమర్ తదితరులు మద్దతు తెలిపారు.

## రుణాలు ఇప్పిస్తామని మోసం

● పోలీసుల అదుపులో సైబర్ నేరగాడు

తెనాలి క్రైం, ఏప్రిల్ 30: పేదల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేరుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్న వ్యక్తిని త్రీటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు... దుగ్గిరాల మండలం ఈమని గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ బారి లోన్‌యాప్ ద్వారా అధిక మొత్తాల్లో రుణాలు ఇప్పిస్తానని చెప్పి మోసాలకు పాల్పడుతున్నాడు. తెనాలి పాండురంగ పేటకు చెందిన ఏడుకొండలకు లోన్ యాప్ ద్వారా రూ.3లక్షలు ఇప్పిస్తానని లోన్ యాప్‌లో అకౌంట్ ఓపెన్ చేయించాడు. ఆ లోన్ యాప్‌లో ఏడకొండలు పేరు మీద కొంత నగదు జమ జరిగింది. అది తిరిగి వారికే పంపిస్తే ఇంకా అధిక మొత్తంలో లోను వస్తుందని చెప్పి ఆ వచ్చిన లోన్‌ను షేక్ అబ్దుల్‌బారి తన అకౌంట్‌కి బదలాయించుకున్నాడు. ఈ విధంగా లక్షా పదహారు వేలు మోసం చేశాడు. ఇది గుర్తించిన ఏడుకొండలు త్రీటౌన్ పోలీసులను ఆశ్రయించడంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు.

## 88,660 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 95,529 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 88,660 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 60,263 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

| వెరైటీ | కనిష్ఠధర | గరిష్ఠధర |
|---|---|---|
| నాన్ ఏసీ కామన్ వెరైటీ | | |
| 334 | 8000 | 18000 |
| నెంబరు. 5 | 9000 | 15000 |
| 273 | 9000 | 12000 |
| 341 | 9000 | 16000 |
| 4884 | 9000 | 14000 |
| సూపర్ 10 | -- | -- |
| నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ | | |
| తేజ | 8000 | 20000 |
| బ్యాడిగి | 8000 | 16000 |
| దేవనూరు డీలక్స్ | 8500 | 16000 |
| తెల్లకాయలు | 5000 | 11000 |

### నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.3.70 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

### బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 140, 149,160 |
| చికెన్ విత్ స్కిన్ | 268.00 |
| చికెన్ స్కిన్ లెస్ | 278.00 |

# బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

## టీడీపీలో చేరిన కత్తివారిపాలెం వైసీపీ నాయకులు, కార్యకర్తలు

పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 30 : ఐదేళ్ళ వైసీపీ పాలనకు విసుగు చెందిన మండలంలోని చందోలు గ్రామపంచాయతీలోని కత్తివారిపాలెం గ్రామానికి చెందిన 31 మంది వైసీపీని వీడి టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిలో చేరారు. చందోలు గ్రామపంచాయతీలోని కత్తివారిపాలెం గ్రామానికి చెందిన కత్తి నాగమణి, కర్లపూడి రమేష్, కె.విజయ్ ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో వీరు చేరారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ వారికి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరినవారిలో గోవతోటి బాల, కర్లపాలెం పూడి సౌజన్య, చెట్టుపల్లి మణిమ్మ, కర్లపూడి కుమారి, కంచర్ల ఏసు దానమ్మ, ఏపూరి ప్రేమవతి, చెట్టుపల్లి నవామి, వీరంకి భాగ్యమ్మ, కె.రవితేజ ఉన్నారు.

## తెలుగుదేశం అభ్యర్థుల విజయమే ధ్యేయంగా పనిచేస్తా

● నారా లోకేశ్‌కు వివరించిన మాజీ ఎమ్మెల్యే చీరాల

బాపట్ల,ఏప్రిల్ 30 : బాపట్ల నియోజకవర్గంలో రెండు దశాబ్దాలుగా ఓటమి పాలవుతున్న తెలుగుదేశం అభ్యర్థుల విజయానికి శక్తివంచన లేకుండా పని చేస్తానని ఇటీవల వైసీపీ నుంచి టీడీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన రెడ్డి స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గోవర్ధనరెడ్డికి ఆయన కండువాకప్పి అభినందించారు. తెలుగుదేశం అభ్యర్థుల విజయమే ధ్యేయంగా పని చేస్తానని ఆయనకు హామీనిచ్చారు. వాడవాడలా, గ్రామగ్రామాన తిరిగి వైసీపీకి తగినబుద్ధి చెప్పి టీడీపీ అభ్యర్థులను గెలిపించుకుతీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ పరిశీలకుడు బాచిన చెంచు గరటయ్య, పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


నారా లోకేశ్‌తో చీరాల గోవర్ధనరెడ్డి, బాచిన చెంచు గరటయ్య, సలగల రాజశేఖర్

## మాల్యాద్రి సేవలు అభినందనీయం : ఆర్జేడీ


డాక్టర్ మాల్యాద్రిని సన్మానిస్తున్న కళాశాల విద్య ఆర్జేడీ కళావతి తదితరులు

బాపట్ల,ఏప్రిల్ 30 : బాపట్ల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మాల్యాద్రి సేవలు అభినందనీయమని కళాశాల విద్య ఆర్జేడీ కళావతి అన్నారు. కళాశాలలో మంగళవారం మాల్యాద్రి ఉద్యోగవిరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉత్తమ అధ్యాపకుడిగా, అత్యుత్తమ ప్రిన్సిపాల్‌గా మాల్యాద్రి చేసిన సేవలను ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్జేడీ కొనియాడారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రమణరావు అధ్యక్షత వహించగా, జనచైతన్యవేదిక అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ పీసీ.సాయిబాబు, డాక్టర్ బి.శరత్‌బోస్, ఆలపర్తి శ్రీనివాసరావు, చేబ్రోలు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, అద్దంకి కళాశాల ప్రిన్సిపాల్ మోహనరావు తదితరులు పాల్గొని మాల్యాద్రిని ఘనంగా సత్కరించి సన్మానించారు.

## పోలీసుసిబ్బందికి సంపూర్ణ సహకారం అందిస్తా : ఎస్పీ


ఏఎస్సై సుబ్బరాజును సన్మానిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

బాపట్ల, ఏప్రిల్ 30 : పోలీసుసిబ్బందికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని డిఎస్‌బి విభాగంలో ఎస్సైగా పనిచేస్తున్న జి.రామకోటేశ్వరరావు, డిసిఆర్‌బిలో పనిచేస్తున్న ఎఎస్సై అంగిరేకుల సుబ్బరాజులు ఉద్యోగవిరమణ సందర్భంగా ఎస్పీ వారిని మంగళవారం సన్మానించారు. నాలుగు దశాబ్దాలుగా పోలీసుశాఖలో వారి చేసిన సేవలను కొనియాడారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చిన తోడు ఉంటానని చెప్పారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీసుసిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కర్లపాలెం గ్రంథాలయాన్ని సందర్శించిన సుబ్బరత్తమ్మ

కర్లపాలెం, ఏప్రిల్ 30 : కర్లపాలెం పంచాయతీలోని కర్లపాలెం గ్రంథాలయాన్ని బాపట్ల జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.సుబ్బరత్తమ్మ మంగళవారం సందర్శించారు. వార్షిక తనిఖీని నిర్వహించారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి టివి.రమణమ్మ ఉన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటును సక్రమంగా వినియోగించుకోవాలి : ఎస్‌ఐ

కర్లపాలెం, ఏప్రిల్ 30 : గ్రామంలోని ప్రజలందరూ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని కర్లపాలెం ఎస్సై జనార్దన్ ప్రజలకు సూచించారు. గ్రామంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు గ్రామపెద్దలు సహకరించాలని ఏట్రవారిపాలెం పంచాయతీ పరిధిలోని ఓటర్లతో, పెద్దలతో ఎస్సై జనార్దన్ సమావేశమై పలు సూచనలు చేశారు.

## అగ్నిబాధితులకు రెడ్‌క్రాస్ కిట్ అందజేత

కర్లపాలెం, ఏప్రిల్ 30 : కర్లపాలెం పంచాయతీ రాజీవ్‌నగర్‌లో ఇటీవల అగ్నిప్రమాదం సంభవించి కొండేటి ధనలక్ష్మి కుటుంబం సర్వస్వం కోల్పోగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు జిల్లారెడ్‌క్రాస్ చైర్మన్ బి.ఎస్.నారాయణభట్టు ఆదేశాల మేరకు రెడ్‌క్రాస్‌కిట్, నిత్యావసర సరుకులను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పోలీసురావు, ఏకసిరి నరసింహారావు, జంపాల వెంకటరెడ్డి, ఆర్యవైశ్య నాయకులు తూనుగుంట్ల లలితబాబు, డి.రాంబాబు, సుభానీ పాల్గొన్నారు.

## పెన్షన్‌దారుల అకౌంట్‌లోకి డబ్బులు జమ : ఎంపీడీవో

కర్లపాలెం, ఏప్రిల్ 30 : కర్లపాలెం మండలంలోని పెన్షన్‌దారుల ఖాతాలలోకి మేనెల పెన్షన్ డబ్బులు జమ చేయటం జరుగుతుందని ఎంపీడీవో నేతాజి తెలిపారు. కర్లపాలెం మండలంలో 5,936 మందికి నేరుగా వారి ఖాతాలలో జమ అవుతాయని, 2,168 మందికి ఆయా సచివాలయాలలోని సచివాలయ సిబ్బంది పెన్షన్‌దారుల ఇళ్ళకు వెళ్ళి పెన్షన్ ఇస్తారని ఆయన వివరించారు. దివ్యాంగులు, మంచాలకు పరిమితమైన తదితర వారి ఇళ్ళకు వెళ్ళి పెన్షన్లు అందజేస్తారన్నారు.

● వేమూరు, ఏప్రిల్ 30 : కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 14 సచివాలయాల పరిధిలో ఉన్న పెన్షన్ లబ్ధిదారుల్లో బ్యాంకు ఖాతాలు ఉన్న వారికి పెన్షన్ సొమ్మును ఆ ఖాతాలకు జమ చేశారని ఎంపీడీవో శేషగిరిరావు తెలిపారు. 17 గ్రామాల పరిధిలో 7,403మంది పెన్షన్‌దారులు ఉండగా 5,229 మం దికి చెందిన ఆధార్ కార్డుకు లింకు చేయబడిన బ్యాంకు ఖాతాలకు సొమ్ము మొ త్తం జమ చేశారన్నారు. బ్యాంకు ఖాతాల్లో సాంకేతిక సమస్య ఉన్న వారికి మం చానికి పరిమితమైన వారు, దివ్యాంగులు, అనారోగ్య బాధితులైన 2,174మందికి పంచాయతీ సిబ్బంది ద్వారా పెన్షన్‌ను బుధవారం నుంచి అందిస్తారన్నారు.

## చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి


సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు

రేపల్లె, ఏప్రిల్ 30: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెం పొందించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక సబ్‌జైల్లో ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్షణికావేశానికి లోనుకావటం వల్లనే ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయని మీపై ఆధారపడి జీవించే కుటుంబసభ్యులు ఎన్నో ఇబ్బందులు పడతారన్నారు. అనంతరం సబ్‌జైల్లో వసతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.రూపశ్రీ, జైలు సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ద్వారానే సుపరిపాలన : జేడీ శీలం

వేమూరు, ఏప్రిల్ 30 : కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశంలో సుపరిపాలన ప్రజా సంక్షేమంతో కూడిన పాలన అందుతుందని కాం గ్రెస్ పార్టీ బాపట్ల ఎంపీ అభ్యర్థి జేడీ శీలం తెలియజేశారు. ఎన్ని కల ప్రచారంలో భాగంగా మంగళవారం నియోజకవర్గంలోని కొల్లూరు, వేమూరు, జంపని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ అధికార ప్రతినిధి తాడికొండ వెంకటేశ్వరరావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎర్రగడ్డ గోపి, మండల అధ్యక్షుడు పాములపాటి మూర్తి, ఏడుకొండలు, నగేష్ పాల్గొన్నారు.


బాపట్లలో ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న నరేంద్రవర్మ


వేగేశన నరేంద్రవర్మకు హారతులు పడుతున్న మహిళలు

# సంకీర్ణ ప్రభుత్వంతో ప్రజల జీవితాలలో సరికొత్త వెలుగులు

● టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన

బాపట్ల,ఏప్రిల్ 30 : సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజల జీవితాలలో కొత్తవెలుగులు నింపుతామని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 21, 22, 23 వార్డులలో పార్టీ శ్రేణులతో కలిసి పర్యటించారు. మహిళలు నరేంద్రవర్మకు హారతులు పట్టారు. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకొని తాగునీరు, వీధిలైట్లు, డ్రైనేజి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీనిచ్చారు. దోమల నివారణకు మురుగుకాల్వలు ప్రక్షాళన చేస్తామన్నారు. చంద్రన్న సూపర్‌సిక్స్ పథకాలే కాకుండా బాపట్లవాసిగా లోకల్ మేనిఫెస్టోను సిద్ధం చేసి అన్ని రకాల సమస్యలకు పరిష్కారం చూపిస్తానన్నారు. ఎంపీ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, రామాంజనేయులు, చేజర్ల సతీష్, పిండిమర కృష్ణ, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జిట్టా ప్రమీలా రాణి, జిట్టా శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు మామిడి రమేష్‌కుమార్, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వరరావు, కూచిపూడి శ్యామ్‌సుందర్, షాకా, కె.రమేష్, విష్ణుమొలకల చంద్రమోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓ దుకాణం వద్ద పూరీలు తయారు చేస్తూ ఓట్లను అభ్యర్థించారు.

### గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తా

నియోజకవర్గంలో ప్రతి గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సాయంత్రం బాపట్ల మండలం వెదుళ్ళపల్లి, బేతపూడి, స్టూవర్టుపురం, వెదుళ్ళపల్లి కొత్తపాలెం గ్రామాలలో నరేంద్రవర్మ పార్టీశ్రేణులతో కలిసి పర్యటించారు. గ్రామగ్రామాన నరేంద్రవర్మకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. హారతులిచ్చి తిలకం దిద్ది విజయం మీదేనంటూ ఆశీర్వదించారు. గ్రామాల సమస్యలు గురించి అడిగి తెలుసుకొని వైసీపీ పాలనలో గ్రామాలాభివృద్ధి పూర్తి స్థాయిలో వెనుకపడిందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. రహదార్ల అభివృద్ధి, నాణ్యమైన విద్యుత్ సరఫరా, కమ్యూనిటీహాలు నిర్మాణం, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. చదువుకొని ఉద్యోగాలు లేక వ్యసనాలకు యువకులను బానిసలుగా మార్చిన వైసీపీకి సరైన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు శివసాంబిరెడ్డి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, సీనియర్ నాయకుడు కళ్ళం హరినాథరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, జనసేన నాయకురాలు గుంటుపల్లి తులసీకుమారి, గ్రామ పార్టీ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.


స్టూవర్టుపురంలో అవ్వాఓటు వేయాలని అడుగుతున్న వేగేశన నరేంద్రవర్మ.

# టీడీపీ కూటమి అధికారంలోకి రావడం ఖాయం

● పేద మహిళలు ఆర్థికంగా శక్తివంతులవుతారు
● ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్


కట్టవ గ్రామంలో జరిగిన ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యప్రసాద్

రేపల్లె, ఏప్రిల్ 30: టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే పేద మహిళలు ఆర్థికంగా, శక్తివంతులవుతారని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం నగరం మండలం కట్టవ, రేపల్లె మండలం గుడ్డికాయలంక, బేతపూడి గ్రామాల్లో ఎమ్మెల్యే అనగాని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్భుతమైన సంక్షేమ పథకాలను అప్పులు చేయకుండా సంపద సృష్టించి అందించే అనుభవం కలిగిన సమ ర్థవంతులైన నారా చంద్ర


బేతపూడిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సోదరుడు అనగాని శివప్రసాద్

బాబునాయుడు, పవన్‌కల్యాణ్‌ల నాయ కత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలందరూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. కట్టవ, అడవులదీవి, గుడ్డికాయలంక, రహదారులను అభివృద్ధి చేసి రైతులు సాగునీరు, ప్రజలకు సమృ ద్ధిగా తాగునీరు అందిస్తామని అనగాని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చింతల సుబ్బారావు, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, మాజీ జడ్పీటీసీ మేకా వెంకట శివరామకృష్ణ, పంతాని మురళీధ రరావు, గూడపాటి శ్రీనివాసరావు, అనగాని శివప్రసాద్, తాతా ఏడుకొండలు, కేసన రామకృష్ణ, వడ్డి లక్ష్మోజీ, రేపల్లె సురేష్, యరగళ్ళ శ్రీనివాసరావు, యరగళ్ళ వీరయ్య, కుడితిపూడి నరసింహారావు, వాకా చిరంజీవి, తొట్టెంపూడి యుగంధర్, పరుచూరి రాఘవ, కారుమూరు జ్యోతి, ఏసుపాదం, దా సరి మునిసుబ్బారావు, పేరం శ్రీనివాసరావు, లచ్చి వెంకట కృష్ణారావు, ఉసిరికాయల భావన్నారాయణ, ఉసిరికాయల వీరబాబు పాలొన్నారు.


ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌ని గజమాలతో సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

# అసత్య వైసీపీ మేనిఫెస్టోను ఎవరూ నమ్మరు

● టీడీపీ మేనిఫెస్టోకు ప్రజల్లో పెరిగిన నమ్మకం
● మాజీ మంత్రి నక్కా ఆనందబాబు


ఓలేరులో ఆనందబాబును గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

భట్టిప్రోలు, ఏప్రిల్ 30 : సీఎం జగన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోతో అధికార వైసీపీ అభ్యర్థులు నీరుగారిపోయారని అసత్య మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గొరిగపూడి, వరికూటివారిపాలెం, కన్నెగంటివారిపాలెం, దాసరిపాలెం, ఓలేరు గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం రాత్రి మాజీ మంత్రి ఆనందబాబు రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షోకు అడుగడుగునా జననీరాజనం పలికారు, మహిళలు ఎదురేగి హారతులిచ్చి ఆశీర్వచనం అందించారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ మేనిఫెస్టో ప్రకటనతో టీడీపీ గెలుపు ఖాయమైందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మేనిఫెస్టోలో మహిళలకు సముచిత స్థానం కల్పించారన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీఎం కావడం ద్వారానే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలుతుందని ప్రజల్లో విశ్వాసం కలిగిందన్నారు. ముందస్తు జాగ్రత్తలు లేని కారణంగా డెల్టా ప్రాంతంలో రైతాంగం సాగునీటి కష్టాలతో ఇబ్బందులు పడ్డారన్నారు. ఉప్పునీటి సమస్యను తీర్చేందుకు ఓలేరు ప్రాంతంలో కృష్ణానదిపై చెక్‌డ్యాం నిర్మిస్తామని ప్రగల్భాలు పలికిన సీఎం జగన్‌రెడ్డి కనీసం ఆ దిశగా అడుగులు కూడా వేయలేదని రైతాంగాన్ని నమ్మించి మోసం చేశారని ఆనందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్‌షో జరిగిన గ్రామాల్లో భారీగా వైసీపీ నుంచి టీడీపీలోకి కార్యకర్తలు చేరడంతో ఆనందబాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య జనసేన సమన్వయకర్త ఊసా రాజేష్, మండల కన్వీనర్ వాకా శేషు, క్లస్టర్ చైర్మన్ మోటూరు పుణ్యశ్రీనివాసరావు, టీడీపీ నాయకులు పరుచూరి రమేష్, పరుచూరి భాస్కరరావు, వాకా శ్రీనివాసరావు, బి.గాంధీ, జి.వెంకటేశ్వరరావు, ప్రసాద్, సాంబశివరావు, మల్లికార్జునరావు, సత్యనారాయణ, జయపాల్, భాస్కర్, బీజేపీ నాయకులు నాదెళ్ళ ప్రభాకరరావు పాల్గొన్నారు.

### దళితులకు ద్రోహం చేసిన ముఖ్యమంత్రి జగన్

అమృతలూరు, ఏప్రిల్ 30 : దళితులకు ద్రోహం చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని నక్కా ఆనందబాబు అన్నారు. మంగళవారం మండలపరిధిలోని కోరుతాడిపర్రు, వామనగుంటపాలెం, తురుమెళ్ల గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో మూడుసార్లు పోటీ చేసి రెండు సార్లు గెలుపొందాను. నాల్గవసారి పోటీ చేస్తూ మీ ముందుకు వచ్చాను. నామీద పోటీ చేసిన వ్యక్తి ఆరు నెలల క్రితం నియోజకవర్గం వదలి పారిపోయాడు. ఎక్కడ నుంచో వచ్చిన వ్యక్తిని ఇక్కడ పోటీకి పెట్టారు. నేను ఎప్పటికి మీ మధ్య ఉండే వ్యక్తినే అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దళితులకు చెందిన 27పథకాలను రద్దు చేశాడని తెలిపారు. దళితులకు ఏమి చేశాడని ప్రశ్నించారు. జగన్ మోసపూరిత మాటలు నమ్మొద్దని హితవు పలికారు. మీ గ్రామం లోనే చూడండి.. నేను చేసిన అభివృద్ధి తప్ప మరేదైనా అభివృద్ధి జరిగిందా అని ప్రశ్నించారు. సంక్షేమం అంటేనే చంద్రబాబు అన్నారు. ఆలోచించి ఓటు వేయండి.. రాష్ట్రం భవిష్యత్తు, మన భవిష్యత్తు మారాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరారు. ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


భట్టిప్రోలు మండలం ఓలేరులో టీడీపీలో చేరిన కార్యకర్తలతో ఆనందబాబు


తురుమెళ్లలో ఓటు అభ్యర్థిస్తున్న మాజీ మంత్రి ఆనందబాబు



## వైసీపీని వీడి టీడీపీలో చేరిన 60 కుటుంబాలు

● అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించిన ఆనందబాబు

కొల్లూరు, ఏప్రిల్ 30 : వైసీపీకి చెందిన 60 కుటుంబాల వారు ఆ పార్టీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం మండలపరిధిలోని తిప్పలకట్ట గ్రామానికి చెందిన పల్లెకొండ ప్రకాష్ (రెవరెండ్)తో పాటు మరో 50 కుటుంబాలు, దివి జగన్మోహనరావుతో పాటు మరో 10 కుటుంబాల వారు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, సురేష్ దంపతుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి, కూటమి అభ్యర్థి నక్కా ఆనందబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న తనను, పార్లమెంట్ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ విజయానికి కృషి చేయాలని కోరారు. అనంతరం ప్రకాష్ నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలోని వృద్ధులు, మహిళలతో మాజీ మంత్రి ముచ్చటించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఊసా రాజేష్, టీడీపీ మండల అధ్యక్షుడు షైనేని మురళీకృష్ణ, కుడితిపూడి బసవయ్య, దివి కిషోర్, గుమ్మడి శివ, యార్లగడ్డ శ్రీనివాసరావు, వేములపల్లి మోహనకృష్ణ, కుడితిపూడి గంగాధర్, నర్రా వెంకట్రావు, పల్లెకొండ యాకోబు, నిడుమోలు రంగారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వైసీపీని వీడిన కార్యకర్తలతో ఆనందబాబు, జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, సురేష్ తదితరులు

## ఆనందబాబు విజయం కోసం ప్రత్యేక ప్రార్థనలు

చుండూరు ఏప్రిల్ 30: వేమూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి నక్కా ఆనందబాబు విజయం కోసం యడ్లపల్లిలోని చర్చిలో మంగళవారం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఫెలోషిప్ లూథరన్ బాపిస్టు సాల్వేషన్ ఆర్మీ క్రీస్తు సంఘాలు, సంఘ కాపరులు ఈ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కత్తెర సురేష్ ప్రత్యేక అతిథిగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా మారడానికి అన్ని వర్గాలకి సంక్షేమం అభివృద్ధి ఫలాలు అందించడానికి టీడీపీ అధికారంలోకిరావాలని అన్నారు. టీడీపీ విజయానికి సంఘస్తులందరూ తప్పక చేయూతనివ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, టీడీపీ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## నేడు మూడు గ్రామాల్లో ఆనందబాబు ప్రచారం

వేమూరు, ఏప్రిల్ 30 : వేమూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి, నక్కా ఆనందబాబు బుధవారం ఉదయం 8గంటలకు మండలంలోని చంపాడు, బూతుమల్లి, వేమూరు పంచాయతీ పరిధిలోని బేతాళపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తారని టీడీపీ ప్రతినిధులు తెలిపారు. ముందుగా చంపాడు గ్రామాల్లో పర్యటించి అనంతరం బూతుమల్లి, బేతాళపురం గ్రామాల్లో పర్యటిస్తారన్నారు. టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రాభివృద్ధి

● అనగాని సమక్షంలో వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరిక


పేటేరుకి చెందిన వైసీపీ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రసాద్

రేపల్లె, ఏప్రిల్ 30: డబుల్ ఇంజన్‌సర్కార్‌తో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి అండగా నిలిచి గెలుపున కు కృషి చెయ్యాలని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని పేటేరుకు చెందిన వైసీపీ నాయకు లు మిరియాల పసిబాబు, వెంకటేశ్వరరావు, తిరుమలరావు, రాఘ వ, దాది సత్తియ్య, వంశీ, లక్ష్మయ్య, శ్రీకాంత్, ఆంజనేయులు, నాగరాజు, కృష్ణక్రాంత్, మరో 20కుటుంబాలు అనగాని సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలోకి వచ్చిన ప్రతి కార్యకర్తకు అండగా ఉండి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని విధాలా సర్వనాశనం చేశారని, పేద, మధ్యతరగతి కుటుంబాల వారు బతికే పరిస్థితి లేదన్నారు. పేదలపై అధిక భారం మోపి పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు, కష్టపడి పదిహేను రోజులు పనిచేస్తే ఎన్డీయే కూటమి గెలవటంతో రేపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత నాది అని హామీనిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకు లు గూడపాటి శ్రీనివాసరావు, తాతా ఏడుకొండలు, గుర్రం మురహరిరావు, కేసన రామకృష్ణ, గోలి శేషగిరిరావు, చెన్నంశెట్టి వెంకట్రావు, ల్యాబ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం : అఖిలేశ్


ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ అఖిలేశ్

చుండూరు ఏప్రిల్ 30: రాష్ట్రం తిరిగి సంక్షేమం అభివృద్ధి పథంలో నిలవాలంటే చంద్రబాబును అధికార పీఠం ఎక్కించాలని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తనయుడు డాక్టర్ అఖిలేశ్ తెలిపారు. చినపరిమిలో సూపర్ సిక్స్ పథకాలపై మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అఖిలేశ్ మాట్లాడుతూ జగన్ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని రాష్ట్రాన్ని అరాచకాలు, దోపిడీలకు నిలయంగా మార్చారన్నారు. అందరికీ సమన్యాయం కావాలంటే తెలుగుదేశానికి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్య క్రమంలో పార్టీ బాపట్ల పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడు తమ్మా శివారెడ్డి, అయ్యప్పరెడ్డి, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, జాన్, వాసు, రాంబాబు, ఘంటా నరేష్, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## తీరప్రాంతం అభివృద్ధి అనగానితోనే సాధ్యం


అనగానికి ఓటు వేయాలంటూ అభ్యర్థిస్తున్న సోదరి అనగాని కమల

రేపల్లె, ఏప్రిల్ 30: తీరప్రాంతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలంటే ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌తోనే సాధ్యమని సోదరి అనగాని కమల అన్నారు. మంగళవారం రేపల్లె మండలం విశ్వేశ్వరం, నిజాంపట్నం గ్రామాల్లో ఎమ్మెల్యే అనగాని గెలుపుకోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఐదేళ్ళ వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ముఖ్యంగా యువత ఉద్యోగావకాశాలు లేక పక్క రాష్ట్రాలకు తరలి వెళ్లిపోతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అనగానికి అండగా నిలిచి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, కేసన వాసు, డి.ధరణికుమార్, యేమినేని బుల్లిబాబు, బొమ్మిడి రామకృష్ణ, కవితసాగర్, వర్ధిని, తుమ్మల విజయశాంతి, హైమా పాల్గొన్నారు.

## సమ్మెకాలం వేతనం అందించాలి

బాపట్ల, ఏప్రిల్ 30 : అంగన్‌వాడీల సమ్మె కాలానికి సంబంధించిన వేతనం అందించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా ఎలిజిబెత్ డిమాండ్ చేశారు. ఈ విషయమై మంగళవారం ఐసీడీఎస్ పీడీ ఉమాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ 42 రోజులు సమ్మె చేశామని దీనికి సంబంధించిన వేతనం అన్ని జిల్లాలలోని కార్యకర్తలు, ఆయాలకు చెల్లించినప్పటికి బాపట్ల జిల్లాలో చెల్లించకపోవటం దారుణమన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఝాన్సీ, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శైలశ్రీ, కార్యదర్శి సీతామహాలక్ష్మి, హేమమాలిని, సీఐటీయూ నాయకులు మజుందార్ తదితరులు పాల్గొన్నారు.



తెనాలి యువగళం యాత్రలో మేనిఫెస్టో చూపుతూ ప్రసంగిస్తున్న చంద్రబాబునాయుడు

# నేడు గుంటూరుకు చంద్రబాబు

- రెండు నియోజకవర్గాల్లో అధినేత రోడ్ షో
- జిన్నాటవర్ సెంటర్లో భారీ బహిరంగ సభ
- చంద్రబాబు సమక్షంలో డిప్యూటీ మేయర్ సజీలా చేరిక
- సభకు భారీ ఏర్పాట్లు చేస్తున్న మూడు పార్టీల నేతలు
- జోరుమీదున్న కూటమి శ్రేణుల్లో మరింత జోష్

గుంటూరు, ఏప్రిల్30(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుంటూరు పర్యటను ఖరారైంది. మే ఒకటి, కార్మిక దినోత్సవం మేడే రోజున ఆయన గుంటూరు నగరంలో చంద్రబాబు ప్రజాగళం యాత్రను కొనసాగించనున్నారు. బాపట్ల జిల్లా చీరాలలో జరిగే ప్రజాగళం సభకు హాజరై అటునుంచి నేరుగా ఆయన గుంటూరు చేరుకుంటారు. నగరంలోని గుంటూరు వెస్టు, ఈస్టు నియోజకవర్గాల్లో ఆయన రోడ్ షో నిర్వహిస్తారు. నగరంలోని జిన్నా టవర్ సెంటర్ వద్ద ఆయన బహిరంగ సభలో పాల్గొంటారు.

**విస్తృత ఏర్పాట్లు**

చంద్రబాబు పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. రెండు నియోజకవర్గాల్లో రోడ్‌షో, బహిరంగ సభ నిర్వహణకు సంబంధించి గుంటూరు పార్లమెంటు, గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థులు, జిల్లా నేతలు సన్నాహక సమావేశాలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ నేతృత్వంలో ఆదివారం సన్నాహక సభ జరగగా, మంగళవారం మరోమారు నియోజకవర్గాలవారీగా సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రజాగళం సభ నిర్వహణ పరిశీలకుడిగా హాజరయ్యారు. పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు తూర్పు, పశ్చిమ అభ్యర్థులు మొహమ్మద్ నసీర్, గల్లా మాధవి, పోతినేని శ్రీనివాసరావు, డేగల ప్రభాకర్, కనపర్తి శ్రీనివాసరావు తదితర ముఖ్యనాయకులు ఏర్పాట్లపై సమీక్షించారు.

**నగరంలో రోడ్ షో.. బహిరంగ సభ**

చీరాల నుంచి హెలికాప్టర్ ద్వారా ముందుగా గుంటూ రులోని చేబ్రోలు హనుమయ్య కంపెనీలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడ నుంచి కొరిటెపాడు బీఎస్‌ఎన్ఎల్ ఆఫీసుకు చేరుకుని అక్కడ నుంచి చంద్రబాబు రోడ్‌షో నిర్వహించనున్నారు. గుంటూరు లాడ్జిసెంటర్, శంకర్ విలాస్, హిందూ కాలేజీ సెంటర్ల మీదుగా జిన్నా టవర్ సెంటర్ చేరుకుంటారు. అక్కడ జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడతారు. ఈ సభకు మూడు పార్టీల శ్రేణులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో వచ్చే అవకాశం వుండడంతో పార్టీ నేతలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

**జోరుమీదున్న కూటమి..**

జిల్లాలో టీడీపీ దూకుడుగా ముందుకు సాగుతోంది. ఎన్నికల కోడ్ వచ్చింది మొదలు రోజువారీ చేరికలతో దూసుకుపోతోంది. ఈ క్రమంలో చంద్రబాబు పర్యటన పార్టీ శ్రేణుల్లో మరింత జోరుగా సాగుతోంది. క్షేత్రస్థాయి లో పనిచేస్తున్న టీడీపీ-జనసేన- బీజేపీ శ్రేణులకు చంద్రబాబు పర్యటన ఉత్సాహాన్ని ఇవ్వనుంది. కాగా ఇప్పటికే జిల్లాలోని వందలమంది అధికార వైసీపీ నేతలు, మాజీ ఎమ్మెల్యేల చేరికతో టీడీపీ కళకళలాడుతోంది. ఈ క్రమంలో బుధవారం జరిగే చంద్రబాబు బహిరంగ సభలో గుంటూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ షేక్ సజీల, ఆమె తండ్రి షేక్ షౌకత్‌లు టీడీపీలో చేరడం దాదాపుగా ఖరారయింది. టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన గుంటూరు తూర్పు నియోజకవర్గ సమావేశానికి వారిరువురు హాజరయ్యారు. పెమ్మసాని, నసీర్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైసీపీకి షాక్

- గుంటూరు డిప్యూటీ మేయర్ సజీల వైసీపీకి రాజీనామా
- ఇప్పటికే ఆరుగురు వైసీపీ కార్పొరేటర్‌లు టీడీపీలోకి...
- ఇదే బాటలో మరికొంతమందంటున్న టీడీపీ నేతలు
- కార్పొరేటర్లపై నిఘా పెడుతున్న వైసీపీ నేతలు

గుంటూరు, ఏప్రిల్ 30: సార్వత్రిక ఎన్నికలకు ముందే అధికార వైసీపీకి షాక్‌ల మీద షాక్‌లు కొడుతున్నాయి. మొన్నటివరకు ఆ పార్టీలో కీలకంగా వ్యవహరించిన పలువురు నేతలు వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారు. ఇప్పటికే నగరానికి చెందిన ఆరుగురు కార్పొరేటర్‌లు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరగా తాజాగా డిప్యూటీ మేయర్ షేక్ సజీల, ఆమె తండ్రి వైసీపీ నాయకుడు షేక్ షౌకత్‌లు ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ప్రకటించారు. వారిద్దరూ టీడీపీ గుంటూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిసి బుధవారం మాజీ సీఎం చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరనున్నట్లు తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో కీలకనేత, మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని ఇటీవల యువనేత నారా లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఆయన గత రెండు ఎన్నికల్లో వైసీపీ విజయం కోసం కృషి చే శారు. తాజాగా మాజీ ఎమ్మెల్యే సుభానితో పాటు తనయుడు మాజీ డిప్యూటీ మేయర్ షేక్ గౌస్‌తో పాటు వైసీపీకి చెందిన ముగ్గురు కార్పొరేటర్లు ఖాజామొహిద్దీన్ చిష్టీ, షేక్ మీరావలి, వేముల జ్యోతిలు చేరారు. అలానే పశ్చిమ నియోజకవర్గం నుంచి వైసీపీ నుంచి జంప్ చేసేవారు ఎవరూ లేరనుకున్న వైసీపీ నేతలకు కూడా ముగ్గురు కార్పొరేటర్ల ఝలక్ ఇచ్చారు. ఇటీవల టీడీపీలో చేరిన మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీ వెంట వైసీపీ కార్పొరేటర్ శ్రీవల్లి కూడా వెళ్లారు. అనంతరం 23వ డివిజన్ కార్పొరేటర్ సాధు ఉమామహేశ్వరి, బర్ల రాజేష్, 19వ డివిజన్ కార్పొరేటర్ హనుమాయమ్మ వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఇటీవల టీడీపీ యువనేత నారా లోకేశ్ సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

**మరి కొంతమంది..**

కాగా నగరంలో వైసీపీకి చెందిన కీలకనేతలు టీడీపీలో చేరే పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే ఆరుగురు కార్పొరేటర్‌లు టీడీపీలోకి వెళ్లిన విషయం తెలిసిందే. టీడీపీ గుంటూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు గుంటూరు తూర్పు, పశ్చిమ టీడీపీ అభ్యర్థులు ఎండీ నసీర్ అహ్మద్, గల్లా మాధవిలు ఇంటింటికి ప్రచారంతో పాటు మరో వైపు టీడీపీలో చేరికలపై ప్రత్యేక దృష్టి సారించారు. తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల నుంచి మరికొంత మంది వైసీపీ కార్పొరేటర్‌లు తమకు టచ్‌లో ఉన్నారని, త్వరలోనే చేరేందుకు సిద్ధంగా ఉన్నారని చెబుతున్నారు.

**వైసీపీ కార్పొరేటర్‌లపై నిఘా**

నగరంలో ఆరుగురు అధికార పార్టీ కార్పొరేటర్లు టీడీపీలోకి వెళ్ళటంపై ఆ పార్టీ అధిష్టాన పెద్దలు కార్పొరేటర్‌లపై నిఘా పెట్టారు. ఏ కార్పొరేటర్లు పార్టీని వీడేలా ఉన్నారు, ఏం ఆశించి, ఎందుకు వెళుతున్నారు.. వంటి వివరాలు సేకరిస్తూ కార్పొరేటర్ల కదలికలపై ఆరా తీస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా కొన్ని బృందాలను రంగంలోకి దించినట్లు పార్టీ వర్గాల సమాచారం.



పెమ్మసాని చంద్రశేఖర్, నసీర్‌లతో చర్చిస్తున్న డిప్యూటీ మేయర్ షేక్ సజీల, షేక్ షౌకత్

# చేనేత, స్వర్ణకార వృత్తులకు పూర్వవైభవం

- నారా బ్రాహ్మణి



మంగళగిరి ఆటోనగర్‌లో పచ్చళ్ల తయారీ విధానాన్ని అడిగి తెలుసుకుంటున్న బ్రాహ్మణి

మంగళగిరి సిటీ, ఏప్రిల్30: మంగళగిరిలో ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన చేనేత, స్వర్ణకార వృత్తులకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు నారా లోకేశ్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని నారా బ్రాహ్మణి అన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేశ్ తరపున మంగళగిరి పట్టణంలో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వివిధ వర్గాల ప్రజలను కలుసుకుని వారి సాధకబాధకాలను తెలుసుకున్నారు. తొలుత మంగళగిరి ఆటోనగర్‌లోని విజయ పికెల్స్‌ను సందర్శించారు. పచ్చళ్ల తయారీ కేంద్రంలోని మహిళా కార్మికులతో కలిసి ఆవకాయ పచ్చడిని కలిపారు. కొత్త ఆవకాయ పచ్చడిని రుచిచూచి, చిన్నప్పుడు అమ్మ పెట్టిన ఆవకాయను గుర్తుచేసుకున్నారు. చిరువ్యాపారులు తమ కాళ్లపై తాము నిలబడి ఉపాధి పొందేలా ప్రోత్సాహకాలు అందిస్తామని చెప్పారు. అక్కడి నుంచి మంగళగిరి షరాబ్ బజారుకు విచ్చేశారు. చెరుకు రసం అమ్మే మహిళతో మాట్లాడి చెరుకు రసం తాగారు. తనకు సొంత ఇల్లు లేదని, లోకేశ్‌కు చెప్పి ఇల్లు ఇప్పించాలని ఆ మహిళ కోరగా.. తప్పకుండా సొంతింటి కల నెరవేరుస్తామని బ్రాహ్మణి భరోసా ఇచ్చారు. షరాబ్ బజారులో బంగారు ఆభరణాల తయారీ కేంద్రాన్ని సందర్శించారు. ఆభరణాల తయారీ విధానం, వ్యాపారాలు సాగుతున్న తీరు, సరికొత్త మోడళ్లను గురించి వాకబు చేశారు. ఓ జ్యూయలరీ షాపులో జుమ్కీలు కొనుగోలు చేశారు. లోకేశ్‌ను గెలిపించుకోవడం ద్వారా మంగళగిరిని గోల్డెన్ హబ్‌గా తయారు చేసుకుందామని స్వర్ణకారులకు బ్రాహ్మణి విజ్ఞప్తి చేశారు. షరాబ్ బజారు నుంచి కాలినడకన తెనాలి రోడ్డును చేరుకుని పలు వస్త్ర దుకాణాలను సందర్శించారు. వస్త్ర ఉత్పత్తి, నూతన డిజైన్లు, వ్యాపారాలు సాగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. 2014-19 మధ్యన చంద్రబాబు పాలనలో అమరావతికి వచ్చి వెళ్లే వారితో మంగళగిరిలో వ్యాపారాలు బాగా సాగాయని, గడిచిన అయిదేళ్లలో వ్యాపారాలు లేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నామని పలువురు చేనేత వస్త్ర వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతకు అన్ని విధాలుగా తోడ్పాటునందించేందుకు నారా లోకేశ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని బ్రాహ్మణి తెలిపారు. ఎన్నికల తరువాత లోకేశ్‌తో కలిసి మంగళగిరిలో పర్యటిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు తమ్మిశెట్టి జానకీదేవి, ఆరుద్ర భూలక్ష్మీ, ఊట్ల దుర్గామల్లేశ్వరీ, మంచికలపూడి వైష్ణవి, జగ్గారపు రామమోహనరావు, ఆకురాతి నాగేంద్రం, జొన్నాదుల బాలకృష్ణ, గాజుల శ్రీనివాసరావు, పడవల మహేష్, జనసేన నేత షేక్ సుభానీ తదితరులు పాల్గొన్నారు.



మంగళగిరి మెయిన్ బజారులో చెరుకు రసం తయారు చేస్తున్న మహిళతో మాట్లాడుతున్న బ్రాహ్మణి



మంగళగిరిలో చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న నారా బ్రాహ్మణి

# ఓట్ల పండుగలా ఎన్నికలు

- ఎన్నికల సాధారణ పరిశీలకుడు పరిమళసింగ్



పోటీలో ఉన్న అభ్యర్థులతో సమావేశమైన ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళసింగ్, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.రంజిత్‌బాషా

బాపట్ల, ఏప్రిల్ 30: ఓట్ల పండుగలా ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సాధారణ పరిశీలకుడు పరిమళసింగ్ చెప్పారు. లోక్‌సభ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థులతో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్లు ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పించడమే తమ ఉద్దేశమన్నారు. కోడ్ ఉల్లంఘన, ప్రజల సమస్యల పరిష్కార వేదికగా సీ-విజిల్ పనిచేస్తుందన్నారు. ఇందులో నమోదయ్యే ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకునే వ్యవస్థ పనిచేస్తుందన్నారు. ఎన్నికల సామరస్యంగా జరగడానికి బరిలో ఉన్న అభ్యర్థులంతా సహకరించాలన్నారు.

**మార్గదర్శకాలు అనుసరించాలి**

ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులంతా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు అనుసరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. అభ్యర్థుల సమక్షంలో పోలింగ్ కేంద్రాలకు యంత్రాలను కేటాయిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్, సూక్ష్మపరిశీలకులను నియమించామన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను అభ్యర్థులు పరిశీలించవచ్చన్నారు. 11,142 పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు, హోమ్ ఓటింగ్‌కు 1137 దరఖాస్తులు వచ్చాయన్నారు. అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, ప్రచారాలకు అనుమతులు తప్పనిసరని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. అనుమతులు లేకుంటే కేసు నమోదు చేస్తామన్నారు. అభ్యర్థులు ప్రచారాలకు వెళ్లే సమయంలో పోలీసులకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు కాజన్‌సింగ్, వ్యయ పరిశీలకులు అరుణకుమార్, డీఆర్‌వో సి.హెచ్.సత్తిబాబు, నోడల్ అధికారులు హరికృష్ణ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

**అప్రమత్తంగా ఉండాలి**

ఎన్నికల నిర్వాహణలో సూక్ష్మపరిశీలకులు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళసింగ్ తెలిపారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలోని డాక్టర్ బీవీ.నాధ్ ఆడిటోరియంలో మంగళవారం జరిగిన సూక్ష్మ పరిశీలకుల శిక్షణా కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సూక్ష్మ పరిశీలకులు ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలన్నారు. విధుల్లో నిర్లిప్తత ఉండరాదని, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాషా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సూక్ష్మపరిశీలకుల బాధ్యత కీలకమైనదని, పోలింగ్ కేంద్రాల్లో ప్రతి అంశాన్ని సూక్ష్మ దృష్టితో గుర్తించాలన్నారు. కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు ఖాజన్‌సింగ్, జాయింట్ కలెక్టర్ సి.హెచ్.శ్రీదర్, డీఆర్‌వో సి.హెచ్.సత్తిబాబు, ఎల్‌డీఎమ్ శివ కృష్ణ, ట్రైనింగ్ మేనేజ్‌మెంట్ నోడల్ ఆఫీసర్ బీవీ.రమణ పాల్గొన్నారు.

# భారీగా తెలంగాణ మద్యం స్వాధీనం

- ఇద్దరు అరెస్టు.. పరారీలో మరో ముగ్గురు

గుంటూరు, ఏప్రిల్ 30: ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ మద్యం ద్వారా భారీగా సొమ్ము చేసుకునేందుకు యత్నించిన ఓ ముఠాను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సెబ్ అధికారులు పట్టుకున్నారు. నగరాలులోని టెలికంనగర్‌కు చెందిన పాలెం రామ్మోహన్‌రావు, ప్రస్తుతం రెడ్డిపాలెంలో ఉంటున్న రాజుపాలెం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన గోసుల శ్రీనులను అరెస్టు చేసి రూ.8 లక్షల 28 వేల 880 మద్యం బాటిళ్లను, మినీ లారీని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సబ్ జిల్లా అదనపు ఎస్పీ మొగిలి వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు. గతంలో అక్రమ మద్యం కేసుల్లో నిందితుడిగా ఉన్న పాలెం రామ్మోహనరావు ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ మద్యానికి డిమాండ్ ఉండటంతో అక్రమంగా దిగుమతి చేసుకునేందుకు సిద్ధమయ్యాడు. ఇందులో భాగంగా ఈ నెల 28న రాత్రి తన మినీ లారీకి డ్రైవర్‌గా గోసుల శ్రీనుతో నల్గొండ వెళ్లిన రామ్మోహనరావు ఖమ్మంకు చెందిన హనుమంతరావు ద్వారా 6376 క్వార్టర్ మద్యం బాటిళ్లను లోడ్ చేసుకున్నాడు. అనంతరం తుళ్లూరు మండలం దొండపాడుకి చెందిన పెనుమాక పూర్ణచంద్రరావుకు మద్యం అప్పగించేందుకు వస్తున్నారు. ఈ క్రమంలో వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడు వద్ద సెబ్ ప్రత్తిపాడు ఎస్‌ఐ మాధవి ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. రామ్మోహన్‌రావు, గోసుల శ్రీనులను అరెస్టు చేసినట్లు సెబ్ అదనపు ఎస్పీ తెలిపారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచామని, ఇందులో భాగంగానే ఈ ముఠా పట్టుబడిందన్నారు. ఈ దాడుల్లో సెబ్ ఇన్స్‌పెక్టర్లు విజయ్‌కుమార్, లత, ఎస్‌ఐలు ప్రభుదాస్, తులసి పాల్గొన్నారన్నారు. పెనుమాక పూర్ణచంద్రరావు, హనుమంతరావు, నల్గొండకు చెందిన మద్యం వ్యాపారిని అరెస్టు చేయాల్సి ఉందని తెలిపారు.



స్వాధీనం చేసుకున్న మద్యంతో సెబ్ అధికారులు

# డీఎస్పీ సుధాకర్‌పై సీఈవోకు ఫిర్యాదు



సీఈవో ముఖేష్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేస్తున్న వర్ల రామయ్య, వంశీ కృష్ణ

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 30: గవర్నర్ క్యాంప్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పొన్నూరుకు చెందిన డీఎస్పీ కూచిపూడి సుధాకర్‌పై మంగళవారం టీడీపీ నాయకులు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేశారు. పొన్నూరు మండలం మునిపల్లె గ్రామానికి చెందిన కూచిపూడి సుధాకర్ గవర్నర్ బంగళాలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. సుధాకర్ సతీమణి కూచిపూడి స్వరూప రాణి మునిపల్లె సర్పంచ్‌గా ఉన్నారు. ఆయన సోదరుడు పలు కేసుల్లో ముద్దాయి అయినటువంటి రాజకుమార్ ద్వారా సుధాకర్ వైసీపీ లబ్ధి చేకూరేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాజ్ కుమార్ ద్వారా ఫోనులో బెదిరింపుకుల పాల్పడుతున్నారని ఆరోపిస్తూ ఆధారాలతో సహా ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీ కృష్ణ సీఈవోకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని సీఈవో తెలిపినట్లు టీడీపీ నేతుల చెప్పారు.

**అంబటి మురళీపై ఫిర్యాదు...**

వైసీపీ పొన్నూరు అభ్యర్థి అంబటి మురళీకృష్ణపై టీడీపీ నాయకులు ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన సంఘటనపై చర్యలు తీసుకోవాలని సీఈవో ముకేష్ కుమార్ మీనాకు మంగళవారం ఫిర్యాదు చేశారు. సోమవారం పొన్నూరు పట్టణంలో జరిగిన జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభా వేదికపై అంబటి మురళీ ప్రసంగిస్తూ కులాల ప్రస్తావన తీసుకురావటం పట్ల టీడీపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు.

# అంబటి మురళిని నిలదీసిన దళితులు

పొన్నూరుటౌన్, ఏప్రిల్30: వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణకు సొంత పార్టీ నుంచే చేదు అనుభవం ఎదురైంది. పొన్నూరు మండలం, కొండమూది గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారానికి మురళీకృష్ణ వచ్చారు. దళితవాడ వద్దకు ప్రచారం చేరుకోగానే ఆ ప్రాంత వాసులు ఒక్కసారిగా అంబటి మురళీ ప్రచారాన్ని అడ్డుకొని నిలదీశారు. ఒక వర్గం వారిని ప్రోత్సహిస్తున్నారని వారి వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని దళితవాడ ప్రజలు తెలిపారు. అంతే కాకుండా మురళీ ప్రోత్సహిస్తున్న వ్యక్తులు గతంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డారని, గ్రామంలో చిచ్చుపెట్టి తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించటంతో గందరగోళం నెలకొంది. మురళి సమాధానం చెప్పకుండా అక్కడి నుంచి ముందుకు కదలివెళ్లటంతో ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. ఈ దృశ్యాలను చిత్రీకరిస్తున్న వ్యక్తులు ఫోన్లు లాక్కొని ఫొటోలు, వీడియోలు బలవంతంగా డిలీట్ చేయించారు.



కొండమూదిలో అంబటి మురళీ ప్రచారం వద్ద అభ్యంతరం తెలియజేస్తున్న దళిత వాడ ప్రజలు

# ఓటుతోనే రాష్ట్ర భవిష్యత్

- రైతుల ప్రయోజనాలు గాలికి
- కులాల మధ్య తగాదాలు రాజకీయ లబ్ధికే
- వైసీపీకి ఆదాయ వనరుగా రేషన్ దందా
- ప్రజా కూటమికి ఓటు వేయండి
- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి



తిమ్మరాజుపాలెంలో ఏలూరికి హారతులిస్తున్న మహిళలు

పర్చూరు, ఏప్రిల్ 30 : ఓటుతోనే రాష్ట్ర భవిష్యత్ ఆధారపడి ఉందని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు అన్నారు. పర్చూరు మండల పరిధిలోని అన్నంబొట్లవారిపాలెం, ఎడారిపల్లి, తిమ్మరాజుపాలెం, చున్నంబొట్ల అగ్రహారం, బోడవాడ, కొల్లావారిపాలెలం, పెద్దివారిపాలెం, పర్చూరులో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు చేరుకున్న ఏలూరికి మహిళలు హారతులతో ఘనస్వాగతం పలుకుతున్నారు. పెద్దఎత్తున మహిళలు, యువకులు, వృద్ధులు, చిన్నారులు సైతం పాల్గొని ఏలూరి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ, వైసీపీ పాలనలో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను తెలియజేస్తూ, తెలుగుదేశం ప్రజా కూటమి అధ్వర్యంలో ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ ఏలూరి ముందుకు సాగారు. తిమ్మరాజులపాలెంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏలూరి మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతిపాలైందన్నారు. అరాచక అవినీతి విధ్వంస వైసీపీని ఇంటికి సాగనంపేందుకు కూటమికి ఓటు వేయాలన్నారు. కులాల మధ్య తగాదాలను వైసీపీ రాజకీయ లబ్ధికోసం పెడుతుందని మండిపడ్డారు. సామాజికవర్గం అని కసికట్టి మరీ రాజధానిని మరుగున పడేశారని వాపోయారు. నేడు రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా నవ్యాంధ్రప్రదేశ్ పరిస్థితి ఉందన్నారు. 70శాతం పూర్తయిన పోలవరం పనులు సైతం ఆగిపోయాయన్నారు. డ్యాంలలో నీరు ఉన్నా చెరువులకు మాత్రం నీరు చేరలేదన్నారు. ఎన్నికల నేపథ్యంలో తాగునీటి పేరుతో అరకొర నీటిని విడుదల చేసి మమ అనిపించారని నేటికీ అనేక గ్రామాల్లో మంచినీటి చెరువులకు నీరు సక్రమంగా చేరిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో అవినీతి అక్రమాలు పెరిగిపోయామన్నారు. రేషన్ దందా వైసీపీ నాయకులకు ఆదాయ వనరుగా మారిందన్నారు. రాష్ట్రాన్ని గంజాయి హబ్‌గా మార్చిన వ్యక్తి జగన్‌రెడ్డి అన్నారు. గంజాయి మత్తుకు బానిసలై యువత జీవితాలు నాశనమవుతున్నాయని ఏలూరి ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక యువత భవిష్యత్ నిర్వీర్యంగా మారిందన్నారు.

## ఏలూరికి అపూర్వస్వాగతం

### కదిలి వస్తున్న యువత, మహిళలు

ఇంకొల్లు : టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరికి ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. సాంబన్న వెంట మేమున్నామంటూ యువత స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారు. ఇంకొల్లు మం డలంలో గత రెండు రోజులుగా హనుమోజిపాలెం, కొణికి, దుద్దుకూరు గ్రామాలలో జరిగిన పర్యటనలో పెద్దఎత్తున యువత, మహిళలు ఎదురెళ్లి అపూర్వస్వాగతం పలికారు. ఇప్పటి వరకూ వైసీపీలో ఉన్నవారు టీడీపీలో చేరి ఏలూరికి మద్దతు తెలిపారు. సాంబన్నతోనే అభివృద్ధి సాధ్యమని, మీ విజయానికి కృషి చేస్తామని ప్రకటిస్తూ సైకిల్‌కు ఓటేయాలని ప్రచారం చేస్తున్నారు. ప్రచారానికి వచ్చిన ఏలూరికి ప్రజలు నీరాజనాలు పడుతున్నారు. కొణికి వాగుపై ఉన్న రాకపోకల సమస్య పరిష్కారం ఏలూరికే సాధ్యమైందన్నారు. కొణికిలో ప్రచారంలో పాల్గొన్న ఏలూరికి గ్రామ ప్రజలు బహ్మారథం పట్టారు. దుద్దుకూరులో వైసీపీ నుంచి భారీగా టీడీపీలో చేరారు. మంగళవారం ఇంకొల్లుకు చెందిన ఎస్సీలు ఏలూరి సమక్షంలో చేరగా ఏలూరి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

గంగవరంలో టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మళ్లీ ఎమ్మెల్యేగా ఏలూరిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కరివీ రాంజనేయులు, మాజీ సర్పంచ్ సుబ్బారావు, విజయకుమారి, రమేష్, రామారావు, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

### ఏలూరికి విశ్వబ్రాహ్మణుల మద్దతు

మార్టూరు : టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరికి మార్టూరులోని విశ్వబ్రాహ్మణ కుటుంబాల వారు మద్దతు ప్రకటించారు. మంగళవారం మండలంలోని ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఏలూరిని విశ్వబ్రాహ్మణ కుటుంబాలు కలిశారు. ఆయనకు మద్దతు ప్రకటించి ఏలూరి గెలుపునకు కృషి చేస్తామన్నారు. రెండు దఫాలుగా పర్చూరు ఎమ్మెల్యేగా ఏలూరి చేసిన కృషిని వారు అభినందించారు. ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాలు, తమను ఎంతో ఆ కట్టుకున్నాయన్నారు. మరోసారి ఎమ్మెల్యేగా ఏలూరి విజయం సాధించాలని కో రుకుంటూ ఆయనకు మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు ఇంకొల్లు ప్రసాద్, సిద్దూ, నాగు, వినయ్, అనంతాచారి, ఫణిదెపు సురేష్, నవలూరి మల్లి కార్జునరావు, సిద్దు కు మార్, చందు పాల్గొన్నారు.

**జేపంగులూరులో..**

టీడీపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యేగా కృష్ణప్రసాద్, ఏలూరిని గెలిపించాలని ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్ సతీమణి శిరీష ఓటర్లకు వి జ్ఞ ప్తి చేశారు. మంగళవారం అలవలపాడు, కొప్పెరపాడులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి అధికారంలోకి రాగానే మహిళలకు పెద్దపీట వేస్తారన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, మూడు గ్యాస్ సిలిండర్ల వంటి పథకాలు మహిళల ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయని వివరించారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ నాయకుడు వలపర్ల సుబ్బారావు, రాధా కృష్ణ మూర్తి, ఆమోస్, చిన్న ముసలయ్య, దాసు, దావీదు, రమేష్ పాల్గొన్నారు.





టీడీపీలో చేరిన ఇంకొల్లు ఎస్సీలు.. జే పంగులూరులో ప్రచారం నిర్వహిస్తున్న శిరీష

# టిడ్కో ఇళ్లపై వైసీపీ కక్ష

- చేతగాని జగన్‌రెడ్డి చెత్తపాలన
- టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి



కూరగాయలు అమ్ముతున్న మహిళతో మాట్లాడుతున్న గొట్టిపాటి

అద్దంకి, ఏప్రిల్ 30 : వైసీపీ ప్రభుత్వ కక్ష సాధింపుకు టిడ్కో ఇళ్ల సమిధలుగా మారాయని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గొట్టిపాటి రవికుమార్ మంగళవారం ఉదయం అద్దంకి పట్టణంలోని 12వ వార్డులో ఇంటింటికీ తిరిగి సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కక్ష సాధింపుతో పింఛన్‌ల తొలగింపు చేపట్టిందన్నారు. అద్దంకి పట్టణంలో డ్రైనేజ్, పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, టీడీపీ అధికారంలోకి రాగానే శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు టీడీపీ ప్రభుత్వం రూ.85 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తే అనంతరం వచ్చిన జగన్‌రెడ్డి ఐదేళ్లయినా దానిని పూర్తి చేయలేదని, ప్రజలకు తాగునీరు అందించలేని అసమర్థులన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ చార్జీలు 9సార్లు పెంచి సామన్యుడిపై మోయ లేని భారం వేశారన్నారు. బస్ చార్జీలు 3 సార్లు పెంచి పేదవాడి బస్ ప్రయాణం భారం చేసారన్నారు. పేద వాడి సొంతింటి కల నెరవేర్చేందుకు అద్దంకి మున్సిపాలిటీ పరిధిలో శింగరకొండ వద్ద టిడ్కో ఇళ్ల నిర్మాణం 90 శాతం పూర్తి చేస్తే గత 5 సంవత్సరాలలో 10 శాతం పనులు పూర్తి చేయలేక పోవడం దారుణమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చెత్తపై, మరగుదొడ్లపై పన్నులు వేసిన చెత్త పాలకుడు జగన్ అన్నారు. మద్య నిషేధంపై హామీ ఇచ్చి ప్రమాదకర మద్యం అమ్ముతూ పేద ప్రజల ప్రాణాలు తీస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వ్యాపారులను అన్ని విధాలా వేధింపులకు గురి చేశారన్నారు. మరో 12 రోజులలో జగన్‌రెడ్డిని సాగనంపేందుకు మహిళలంతా ఏకం కావాలని గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు. ముందుగా కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గొట్టిపాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌన్సిలర్‌లు అత్తులూరి రమేష్, రంగిశెట్టి సుభాషిణి, టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్ని శ్రీనివాసరావు, కుందారపు రామారావు, గార్లపాటి శ్రీనివాసరావు, భోజనపల్లి సత్యనారాయణ, వడ్డవల్లి పూర్ణచం ద్రరావు, కాకాని అశోక్, సందిరెడ్డి శ్రీనివాసరావు, లహరి, హనుమా, బచ్చుల వాసు పాల్గొన్నారు.

## పరిశ్రమలు రావాలంటే బాబు రావాలి

బల్లికురవ : గత అయిదేళ్ల నుంచి వెనుక బడి ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి పరిశ్రమలు రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా రావాలని యువనేత గొట్టిపాటి కమల్‌కిషోర్ (బాబీ) తెలిపారు. మంగళవారం మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామంలో అద్దంకి టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా కమల్‌కిషోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి మేనిఫెస్టో గురించి ప్రజలకు అయన వివరించారు. వైసీపీ అన్ని వర్గాల ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి టీడీపీని అధికారంలోకి తీసుక వస్తే అందరికి న్యాయం జరుగుతుందన్నారు. పరిశ్రమలు లేకపోవటంతో నిరుద్యోగ యువత రోజు రోజుకు పెరిగి పోతున్నారని వారికి ఉపాధి లభించే వరకు నిరుద్యోగ భృతిని అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నేతలు అమరనేని కాశీ విశ్వనాదం, దేవినేని నరేంద్ర, అమరనేని భాస్కరరావు, వినోద్, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## బాబును మళ్లీ రప్పిద్దాం

### స్వర్ణాంధ్ర కలను సాకారం చేద్దాం : ఎమ్మెల్యే గొట్టిపాటి

సంతమాగులూరు, ఏప్రిల్ 30 : మండలంలోని ఏల్చూరు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. జే పంగులూరు మండలం ముప్పవరం గ్రామంలో గొట్టిపాటిని కలసి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ 16లక్షల మంది గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లకు చంద్రబాబు ఆధ్వర్యంలో ఫిజు రీయింబర్స్‌మెంట్‌ను అందించారన్నారు. జగన్‌రెడ్డి కేవలం 8 లక్షల మందికి రీయింబర్స్‌మెంట్ ఇవ్వడానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. 4వేల విద్యార్థులకు అంబేడ్కర్ విదేశీ విద్యను కల్పించారన్నారు. జగన్‌రెడ్డి ఆ పథకాన్నే రద్దు చేశారన్నారు. చంద్రబాబు పాలనలో రూ.5 లక్షల వరకు వడ్డీలేని డ్వాక్రా రుణాలు ఇచ్చారు. జగన్‌రెడ్డి రూ.3 లక్షలకు కుదించారన్నారు. బాబు పాలనలో ఎస్సీ, బీసీ కార్పొరేషన్ రుణాలను రూ.4 లక్షల వరకు అందిస్తే.. జగన్‌రెడ్డి ఆ రుణాలను రద్దు చేశారన్నారు. టీడీపీ హయాంలో క్వార్టర్ మద్యం రూ.60 ఉంటే జగన్‌రెడ్డి రూ.120 పెంచి సొంత జే బ్రాండ్ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో ఆడుతున్నారన్నారు.

### సైకిలెక్కిన వైసీపీ నేతలు

సజ్జాపురం మాజీ సర్పంచ్ తెలప్రోలు వెంకట్రావు వైసీపీని వీడి తన అనుచరులతో ఎమ్మెల్యే గొట్టిపాటి సమక్షంలో టీడీపీలో చేరారు. ఆదిరెడ్డి, లక్ష్మరెడ్డి, ధూళిపాళ్ల ప్రసాద్, శ్రీను తదితరులు చేరగా, ఏల్చూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అంకిరెడ్డి తన అనుచరులతో గొట్టిపాటి సమక్షంలో టీడీపీలో చేరారు.





ఉప్పుమాగులూరులో ప్రచారం నిర్వహిస్తున్న బాబీ .. వైసీపీని వీడి టీడీపీలో చేరిన ఏల్చూరి గ్రామస్థులను ఆహ్వానిస్తున్న గొట్టిపాటి



ఝాన్సీ సమక్షంలో చేరిన చినమల్లమరం వాసులు

## వైసీపీని వీడిన చిన మల్లవరం వాసులు

జేపంగులూరు, ఏప్రిల్ 30 : మండలంలోని చిన మల్లవరం గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. అద్దంకి నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ సతీమణి ఝాన్సీ సమక్షంలో సోమవారం రాత్రి వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ కండువాలను మెడలో వేసి ఝాన్సీ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో తలతోటి రామకోటయ్య, నూతలపాటి పృథ్వి, నూతలపాటి రాజు, నూతలపాటి బాలకృష్ణ, నూతలపాటి ఆకాష్, తిరుపతి సలోమన్, తిరుపతి ఆశీర్వాదం, కొప్పోలు సుందరరావు, కొలసనకోట కోటయ్య, యమర్తి నాని, కంచర్ల పవన్, కంచర్ల ప్రభాస్, కంచర్ల ఏసుబాబు, ఉల్లస్ నాని, కొప్పోలు వినోద్, దిలీప్, కొప్పోలు సమ, తలతోటి కోటయ్య, బొనిగల సన్ని, తలతోటి రాంబాబు, నరేంద్ర పార్టీలో చేరారు.కార్యక్రమంలో బాలిన రామ సుబ్బారావు, చిలుకూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### కూటమితోనే మహిళల సంక్షేమం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడటం ద్వారా మహిళా వర్గాలకు మేలు చేకూరుతుందని గొట్టిపాటి ఝాన్సీ అన్నారు. మండలంలోని కల్లం వారిపాలెం గ్రామంలో మంగళ వారం రాత్రి గొట్టిపాటి ఝాన్సీ కూటమి అభ్యర్థులను గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సూపర్‌సిక్స్ పథకాల వల్ల కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం ద్వారా బిడ్డల చదువుకు సాయంతో పాటు మహిళా శక్తి ద్వారా ఆడబిడ్డకు నెలకు రూ.1500 వంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తారన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.10 లక్షలు వడ్డీలేని రుణాలను అందిస్తామని వాటి ద్వారా వారి ఎదుగుదల సాధ్యపడుతుదన్నారు. పింఛన్ పెంపు, బీసీలకు రక్షణ చట్టం లాంటి పథకాల ప్రయోజనాలను వివవరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, బీజేపీ, జనసేన నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయండి

పర్చూరు, ఏప్రిల్ 30 : టీడీపీ కూటమి ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్, పర్చూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు, చీరాల అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కొండయ్య గెలుపు కోసం జనసేన పార్టీ శ్రేణులు కృషి చేయాలని జనసేన పార్టీ ఎన్నికల సెంట్రల్ జోన్ కన్వీనర్ అనిల్‌కుమార్ మంగళవారం ప్రకటలో పిలుపు నిచ్చారు.

## గ్రామాల్లో కూటమి నేతల ప్రచారం

చినగంజాం, ఏప్రిల్ 30 : మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ కూటమి నాయకుల ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. చినగంజాం గ్రామ పంచాయతీ సోపిరాల, కొత్తపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని మూలగానివారిపాలెం గ్రామాల్లో మంగళవారం కూటమికి పట్టం కట్టాలని కోరుతూ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయకులు రాజు వెంకటేశ్వరరెడ్డి, అబ్దుల్‌కలాంఅజాద్, చెరుకూరి రాఘవయ్య, రాయని ఆత్మారావు, టి.జయరావు, ఎం.పద్మావతి, సందు శ్రీనివాసరావు, ఏసునారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవో భవనం పరిశీలన



ఎన్జీవో సభ్యులతో రాష్ట్ర అధ్యక్షుడు శివారెడ్డి

అద్దంకిటౌన్, ఏప్రిల్ 30 : అద్దంకిలోని ఎన్ఎస్‌పీ కాలనీలో నిర్మాణంలో ఉన్న అద్దంకి ఏపీ ఎన్జీవో యూనియన్ తాలూకా యూనిట్ భవనాన్ని మంగళవారం సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి పురుషోత్తమనాయుడులు సందర్శించా రు. కడప వెళ్తూ మార్గమధ్యంలో అద్దంకిలోని సంఘ నాయకులతో మాట్లాడారు. భవన నిర్మాణం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల అనంతరం భవన నిర్మాణానికి సంఘం తరఫున తమ వంతు సాయం అందిస్తామని తెలిపారు. వారి వెంట అద్దంకి తాలూక యూనిట్ అధ్యక్షుడు గద్దల కిరణ్‌కుమార్, కార్యదర్శి తా ళ్లూరి రమేష్‌బాబు, ట్రెజరర్ వై.ఏడుకొండలు, ఎస్.అర్జునరావు, కె.రవికుమార్, పి.నాగమోహనరావు ఉన్నారు.

# మద్దతిస్తున్నాం.. మాట నిలుపుకుంటాం

**టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్యకు జై కొట్టిన పెర్లవారిపాలెంకు చెందిన 40 కుటుంబాలు**



కొండయ్యకు మద్దతు తెలుపుతున్న పెర్లవారిపాలెం గ్రామస్థులు

చీరాల, ఏప్రిల్ 30 : వచ్చే ఎన్నికల్లో మీకు మద్దతు ఇస్తున్నాం.. మీకోసం పని చేస్తాం.. మిమ్మల్ని గెలిపించుకుంటామని మాటిస్తున్నాం. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని మండల పరిధిలోని పెర్లవారిపాలెం గ్రామస్థులు పలువురు టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్యకు చెప్పారు. పెర్లవారిపాలెంకు చెందిన 40 కుటుంబాలవారు మంగళవారం గవిని నారాయణ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కొండయ్యను కలసి మద్దతు తెలిపారు. వారికి కొండయ్య కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా తెన్నేటి కృష్ణప్రసాద్‌కు సైకిల్ గుర్తులపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అందుకు కలసికట్టుగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నమస్కరించి అడుగుతున్నా.. నాన్నను గెలిపించండి..



ఓట్లను అభ్యర్థిస్తున్న కొండయ్య కుమార్తె

చీరాల, ఏప్రిల్ 30 : ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య కుమార్తె గోరిపర్తి శివనారాయణదేవి మంగళవారం చీరాల కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులు, కొనుగోలుదారులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. నమస్కరించి అ డుగుతున్నా. నాన్నను గెలిపించండి అంటూ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా కొండయ్యకు, ఎంపీ అభ్యర్థిగా కృష్ణప్రసాద్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్ పథకాలు, బీసీ డిక్లరేషన్ ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో మంగళవారం బాపట్ల ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ కుమార్తె రమ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఎంపీగా తెన్నేటి కృష్ణప్రసాద్‌కు, ఎమ్మెల్యే అభ్యర్థిగా కొండయ్యకు సైకిల్ గుర్తుపై ఓట్లువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



1వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న హర్షవర్ధన్

## ముస్లింలను ఓటు అడిగే హక్కు జగన్‌కు లేదు

అద్దంకి, ఏప్రిల్ 30 : దుల్హన్ పథకం అమలుకు నిబంధలను పెట్టిన జగన్‌రెడ్డి ముస్లింలకు ఓటు అడిగే హక్కు లేదని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్ అన్నారు. టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటికి సైకిల్ గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ హర్షవర్ధన్ మంగళవారం అద్దంకి పట్టణంలోని 1వ వార్డు పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ హయాంలో విదేశీ విద్యా పథకాన్ని అమలు చేస్తే.. దానిని జగన్‌రెడ్డి నిలిపివేసి ఉన్నత విద్యను దూరం చేశారన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచే యాదవులు అండగా ఉన్నారని, టీడీపీ ప్రభుత్వం కూడా యాదవులకు పెద్ద పీట వేసిందని గుర్తు చేశారు. బీసీలకు ఎల్లప్పుడూ టీడీపీ అండగా ఉంటుందన్నారు. యాదవ కార్పొరేషన్‌తో అభివృద్ధికి తోడ్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే బీసీలకు రక్షణ చట్టం తెస్తుందని హర్షవర్ధన్ తెలిపారు.

## ఆస్తులను కొల్లగొట్టేందుకే ల్యాండ్ టైటిలింగ్

అద్దంకి, ఏప్రిల్ 30 : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ఆస్తులను కొల్లగొట్టేందుకు జగన్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని, అది అమలైతే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం రాత్రి మైలవరం, ఏలేశ్వరవారిపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల ఆస్తులను లాక్కునే కుట్రలో రిజిస్ట్రేషన్ వ్యవస్థను తొలగించి జగన్‌రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. ప్రజల ఆస్తుల ఒరిజనల్ పత్రాలు జగన్ వద్ద ఉంచుకొని ప్రజలకు జిరాక్స్ పేపర్‌లు ఇస్తారన్నారు. టీడీపీ రాగానే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తామన్నారు. కార్యక్రమంలో బైరపునేని సత్యనారాయణ, భీమని లక్ష్మీనారాయణ, కరి పరమేష్, మానం మురళీమోహన్‌దాస్ పాల్గొన్నారు.

## గ్రంథ పాలకుడికి సన్మానం

యద్దనపూడి, (మార్టూరు) ఏప్రిల్ 30 : యద్దనపూడి గ్రామంలోని ప్రభుత్వ గ్రంథాలయంలో గ్రంథ పాలకునిగా పని చేస్తున్న జీ శ్రీనివాసరావు మంగళ వారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుకు సహచర ఉద్యోగులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు.



శిడిమానోత్సవంలో పాల్గొన్న భక్తులు

## వైభవంగా పోలేరమ్మ తిరునాళ్ల

### భక్తులతో కిక్కిరిసిన నూతలపాడు

నూతలపాడు(పర్చూరు), ఏప్రిల్ 30: పర్చూరు మండలం నూతలపాడు గ్రామంలో వేంచేసిన పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. పంట చేతికి అందిన తరువాత గ్రామంలో అమ్మవారి తిరునాళ్లను జరుపుకోవడం సంప్రదాయంగా వస్తుంది. గ్రామ నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలి వచ్చి అమ్మవారి మొక్కులు తీర్చుకుంటారు. జాతరలో శిడిపెళ్లి కొడుకు శిడిమాను ఉత్సవం విశిష్టత సంతరించుకుంది. మేకపోతుని పూజించి అమ్మవారిని ఆవహింప చేసి ఆ మేకపోతును ఊసల పెట్టెలో ఉంచి శిడిమానుకు వేలాడదీయడం సంప్రదాయం. దీంతోపాటు శిడిమానుకు రైతులు పండించిన వరి, మిరప, మొక్కజొన్న కంకులను శిడిమానుకు వేలాడ దీసి భక్తిని చాటుకున్నారు. అనంతరం శిడిమానును ఆలయం చుట్టూ మూడు సార్లు తిప్పి భక్తుల దర్శనార్థం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. తిరునాళ్ల సందర్భంగా భక్తులకు పులిహోర, మజ్జిగ, అన్నదాన కార్యక్రమాలను దాతలు ఏర్పాటు చేశారు. తిరునాళ్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పర్చూరు సిర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.సీతారామయ్య నేతృత్వంలో నలుగురు ఎస్సైలు, 100 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. తిరునాళ్ల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

జేపంగులూరు, ఏప్రిల్ 30 : పంగులూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో మ్యాత్యూబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎంపీపీ తేళ్ల నాగమ్మ అధ్యక్షత వహిస్తారన్నారు. మండలంలోని వివిధ గ్రామా సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమావేశానికి హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.



పొంగళ్లు వండుతున్న భక్తులు.. ప్రత్యేక అలంకరణలో స్వామి

## వైభవంగా వీరాంజనేయ తిరునాళ్ల

బల్లికురవ. ఏప్రిల్ 30 : మండలంలోని వెలమవారిపాలెం గ్రామ పరిధిలో ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి వారి 37వ వార్షిక తిరునాళ్ల మంగళవారం వైభవంగా జరిగింది. గ్రామస్థులు ఉదయం నుంచే దేవాలయానికి పెద్ద ఎత్తున చేరి ప్రత్యేక అహాషేకాలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వీరాంజనేయస్వామి వారిని అర్చక స్వాములు ప్రత్యేకంగా ఆలంకరించారు. మహిళ భక్తులు దేవాలయానికి చేరి పొంగళ్లు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల కోడ్‌తో విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేయకపోయిన కోలాట భజనలు నిర్వహించారు.

## ఎన్నికల వలంటీర్లుగా సెయింట్ ఆన్స్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

చీరాల, ఏప్రిల్ 30 : ఎన్నికల వలంటీర్లుగా సెయింట్స్ ఆన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో వారు పాటించాల్సిన విధులపై రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ అవగాహన కల్పించారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే విద్యార్థులకు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తారన్నారు. విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి డాక్టర్ కె. జగదీష్‌బాబులు తెలిపారు. ఈ కార్యక్రమం ఎస్.సాయిసందీప్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో వేటపాలెం ఎస్ఐ జి.సురేష్ పాల్గొన్నారు.

## గ్రామాలలో పోలీస్ కవాతు

మార్టూరు, ఏప్రిల్ 30 : ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో ఎలాంటి అసాంఘిక చర్యలు జరగకుండా ముందస్తుగా పోలీసులు కవాతు నిర్వహిస్తున్నారు. మంగళవారం మార్టూరు, ఇసుకదర్శి జొన్నతాళి గ్రామాలలో బీఎస్ఎఫ్, పోలీసులు కవాతు నిర్వహించారు. ఆయా గ్రామాలలోని ప్రధాన వీధులలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రజలకు అవగాన కల్పించారు. మార్టూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్వీ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏఎస్ఐ సైదా పర్యవేక్షణలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఒంగోలు వైపు వెళ్లే రోడ్‌లో రాజుపాలెం రెస్ట్ ఏరియా వద్ద వాహనాలను తనిఖీ చేశారు. అంతకు ముందు టంగుటూరులో సీఎం కార్యక్రమం జరుగుతుండగా హైవేపై భారీ వాహనాలను రెండుగంటలపాటు నిలిపివేశారు.

## ఆహుతైన అరటి తోట

బల్లికురవ, ఏప్రిల్ 30 : మండలంలోని కొప్పెరపాలెంలో మంగళవారం వాకా వెంకటేశ్వరరెడ్డికి చెందిన రెండు ఎకరాలలో ఉన్న అరటి తోట అగ్నికి ఆహుతైంది. అరటి తోటలో మంటలు చెలరేగడంతో పంటపొలాల్లో పనులు చేసుకుంటున్న రైతులు గమనించి వెంటనే సమాచారాన్ని రైతుకు అందించారు. ఎండలు, వేడి గాలుల ప్రభావంతో అరటి పంట మొత్తం కాలిపోయింది. తోటలో ఉన్న వ్యవసాయ మోటార్లు, డ్రిప్ పైపులు కూడా పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు రూ.4లక్షల మేర పంట నష్టం జరిగింది.

## కుల దూషణపై డీఎస్పీ విచారణ

బల్లికురవ, ఏప్రిల్ 30 : మండలంలోని గుంటుపల్లి గ్రామంలో పొలంలో గేదేలు పడిన విషయంపై జరిగిన ఘర్షణలో నమోదైన కులదూషణ కేసుపై మంగళవారం బాపట్ల డీఎస్పీ మురళీకృష్ణ విచారణ చేపట్టారు. బండారు శేషయ్య పొలంలో సూరేపల్లి గ్రామానికి చెందిన గోగులమూడి నాగేంద్రమ్మ గేదేలను తోలడంతో వీరి మధ్య ఘర్షణ జరిగింది. శేషయ్య భార్య, కుమారుడికి గాయాలు కావడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే కులంపేరుతో దూషించినట్లు నాగేంద్రమ్మ ఫిర్యాదు చేశారు. ఈ రెండు కేసులపై డీఎస్పీ విచారణ జరిపారు. ఆయనవెంట సంతమాగులూరు సర్కిల్ సీఐ నరసింహారావు ఉన్నారు.